తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
గురువారం
07, మే, 2026

## దమ్మారో దమ్ము.. పొగాకు రైతు నోట్లో దుమ్ము!

- ఇది పొగాకు రైతుల దీనస్థితి..
- పొగాకు కంపెనీలు దమ్ము మీద దమ్ము కొడుతున్నాయి..
- రైతుల పోగాకు అమ్ముడుపోక ఎదలు బాదుకుంటున్నారు..

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 6 (జనంసాక్షి)గద్వాల మరియు నంద్యాల వంటి జిల్లాల్లో, ఐటీసీ, జీపీఐ, వీఎస్టీ మరియు అలయన్స్ వంటి ప్రైవేట్ కంపెనీలు రైతులతో ఒప్పందాలు కుదుర్చుకుని పొగాకు సాగు చేయించాయి. అయితే, క్వింటాకు రూ. 15,500 నుండి రూ. 18,500 వరకు చెల్లిస్తామని ఒప్పందం చేసుకున్నప్పటికీ, కంపెనీలు సకాలంలో కొనుగోళ్లు చేపట్టకపోవడం మరియు నాణ్యత పేరిట ధరలు తగ్గించడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు.

**ప్రస్తుత పరిస్థితులు - సమస్యలు :**

ఒప్పందాల ఉల్లంఘనతో కంపెనీలు ముందస్తు ఒప్పందాలకు భిన్నంగా వ్యవహరిస్తూ, క్వింటాకు కేవలం రూ. 9,000 వరకు మాత్రమే ఆఫర్ చేస్తున్నాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. కొనుగోళ్ల నిలిపివేతతో నాణ్యత లేదనే కారణంతో చాలా వరకు పంటను కంపెనీలు తిరస్కరిస్తున్నాయి, దీనితో వేల క్వింటాళ్ల పొగాకు కల్లాల్లోనే నిలిచిపోయింది. ఆర్థిక కష్టాలు వల్ల అప్పులు చేసి పంట పండించిన రైతులు, కంపెనీల తీరువల్ల



పెట్టుబడులు కూడా తిరిగి రాక ఆత్మహత్యాయత్నాలు లేదా తీవ్ర నిరాశకు గురవుతున్నారు. ప్రభుత్వ పాత్ర పొగాకు బోర్డు ఎలక్ట్రానిక్ వేలం వ్యవస్థ ద్వారా ధరలు పెంచేందుకు ప్రయత్నిస్తున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో ప్రైవేట్ కంపెనీల దోపిడీ కొనసాగుతోంది, ఇది రైతులకు జీవన్మరణ సమస్యగా తలెత్తింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని పలు ప్రాంతాల్లో పొగాకు రైతులు మద్దతు ధర కోసం పోరాడుతున్నారు. కిలో పొగాకుకు కనీసం rs360 మద్దతు ధర కల్పించాలని రైతులు మరియు రైతు సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. కంపెనీలు అరకొరగా పంటను కొనుగోలు చేసి కేంద్రాలను మూసివేస్తున్నాయని, దీనివల్ల వేల క్వింటాళ్ల పొగాకు నిల్వ ఉండిపోతోందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దిగుబడి బాగా వచ్చినప్పటికీ, ఆశించిన ధర రాకపోవడంతో పెట్టిన పెట్టుబడి కూడా దక్కడం లేదని, ఫలితంగా రైతులు అప్పులపాలవుతున్నారని నివేదికలు తెలుపుతున్నాయి. ఏప్రిల్ 2026 నాటికి, ఆంధ్రప్రదేశ్‌లో వర్జీనియా పొగాకుకు గతేడాది కంటే తక్కువ ధర లభిస్తోంది. ప్రారంభ ధరగా కిలోకు రూ.265-290 వరకు పలుకుతుండగా, సగటున రూ.255-260 వరకు కొనుగోలు చేస్తున్నారు. ఇది రైతులను నిరాశకు గురిచేస్తోంది. గతేడాది రికార్డు ధర రూ.411-418 వరకు లభించగా, ఈ ఏడాది మార్కెట్ ఆరంభంలోనే ధర తగ్గింది. అధిక పన్నులు, అంతర్జాతీయ పరిణామాలు ధరల తగ్గుదలకు కారణాలుగా పేర్కొంటున్నారు. రైతులు కనీసం కిలోకు రూ. 320 ఆశిస్తున్నారు.

## బ్యాంకుల భద్రతపై అవగాహన సమావేశం

**- అనుమానాస్పద కార్యకలాపాలపై వెంటనే సమాచారం ఇవ్వాలి : ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు**



**మెదక్ మే 6 (జనంసాక్షి) :** బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లాలోని బ్యాంకు మేనేజర్లు, గోల్డ్ లోన్ సంస్థల మేనేజర్లతో కలిసి భద్రతపై అవగాహన సమావేశం నిర్వహించినట్లు జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంకుల్లో భద్రతా ప్రమాణాలను మరింత బలోపేతం చేయాలని సూచించారు. సీసీటీవీ కెమెరాలు, ఆటోమేటిక్ అలారం సిస్టమ్స్, యాక్సెస్ కంట్రోల్ వంటి ఆధునిక భద్రతా ఏర్పాట్లు తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని, మెటల్ డిటెక్టర్లు అమర్చాలని పేర్కొన్నారు. బ్యాంకుల్లో భద్రతా లోపాలను గుర్తించేందుకు రెండు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ బృందాలు జిల్లాలోని బ్యాంకులను తనిఖీ చేసి సీసీటీవీ వ్యవస్థలు, అలారం సిస్టమ్స్, భద్రతా సిబ్బంది పనితీరును సమీక్షించనున్నాయని, గుర్తించిన లోపాలను వెంటనే సరిదిద్దాలని బ్యాంకు యాజమాన్యానికి సూచించారు. బ్యాంకుల వద్ద అర్మ్ గార్డులు, ఏటీఎం కేంద్రాల వద్ద సెక్యూరిటీ గార్డులను తప్పనిసరిగా నియమించుకోవాలని తెలిపారు. పని చేయని సీసీటీవీలను ఎప్పటికప్పుడు బాగు చేయించి, అవసరమైతే కొత్తవి ఏర్పాటు చేయాలని సూచించారు. అలారం సిస్టంను స్థానిక పోలీస్ స్టేషన్‌తో అనుసంధానం చేయాలని, మోషన్ సెన్సార్ కెమెరాలను ఏర్పాటు చేయాలని తెలిపారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, అత్యవసర పరిస్థితుల్లో 100 నంబర్‌కు డయల్ చేయాలని సూచించారు. ఇటీవల జరుగుతున్న దోపిడీ ఘటనలను దృష్టిలో ఉంచుకుని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డియస్పి లు ప్రసన్న కుమార్, నరేందర్ గౌడ్, సీఐ లు సందీప్ రెడ్డి, కృష్ణ మూర్తి, బ్యాంక్ మేనేజర్లు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో నిలిచిపోయిన కొనుగోలు



**వెల్దుర్తి మే 6 (జనంసాక్షి) :** వెల్దుర్తి మాసాయిపేట మండలాల్లో ధాన్యం కొనుగోలు నిలిచిపోయింది,దీంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు ఆరుగాలం కష్టపడి,పండించిన ధాన్యాన్ని ఎర్రటి ఎండలో నూర్పిడి జరిపి విక్రయానికి సిద్ధంగా ఉంచగా కొనుగోలు మించిపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని రైతులు తెలిపారు. ప్రభుత్వం రెండు మండలాల్లో దాన్యం సేకరణకు 20 రోజుల క్రితం పిఏసిఎస్ ద్వారా 18 కొనుగోలు కేంద్రాలుఏర్పాటు చేయగా ఇప్పటివరకు14 కొనుగోలు కేంద్రాల ద్వారానే ధాన్యం కొనుగోలు చేసినట్లు రైతులు తెలిపారు మన్నె వారి జలాల్పూర్ యశ్వంత్రావుపేట ఎద్దులపల్లి శెట్టిపల్లి గ్రామాల్లో పిఏసిఎస్ ద్వారా ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాల్లో ఇప్పటికీ ధాన్యం సేకరణ జరగలేదని రైతులు వాపుతున్నారు అలాగే ఐకెపి ద్వారా మండలంలో12 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయగా అందులో మూడుఅక్కింపేట దామరంచ బొమ్మరం ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఇప్పటికి ధాన్యం సేకరణ జరగలేదని రైతులు తెలిపారుఎఫ్ ఈఓల ద్వారా మూడు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి కొనుగోలు నడిపిస్తున్నారు మండల వ్యాప్తంగా ఇప్పటివరకు కేవలం 18 వేల బస్తాల ధాన్యాన్ని మాత్రమే కొన్నట్టు అధికారులుతెలిపారు, రైస్ మిల్లరూ లాఇష్టారాజ్యం అధికారుల నిర్లక్ష్యంతో ధాన్యం కొనుగోలులో జాప్యం కావడంతోఇలాగైతే సుమారు రెండు నెల లు గడిచిన ధాన్యం సేకరణ పూర్తి కాదని రైతులు అధికారుల మిల్లరూల్లా తీరుపై మండిపడుతున్నారు వెంటనే ఉన్నతాధికారులు స్పందించి ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలని లేని పక్షంలో ఆందోళన చేపడతామని రైతులు హెచ్చరిస్తున్నారు.

## అదనపు కలెక్టర్‌గా టి.ఎల్. సంగీత

**- మర్యాదపూర్వకంగా కలిసిన అధికారులు**



**సంగారెడ్డి, మే 06 (జనంసాక్షి) :** సంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)గా టి.ఎల్. సంగీత బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ కార్యాలయ అధికారులు, సిబ్బంది ఆమెకు స్వాగతం పలికారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం రెవెన్యూ శాఖ అధికారులు ఆమెను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అధికారులతో ఆమె సన్నిహితంగా పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్‌గా మాట్లాడుతూ.. జిల్లా అభివృద్ధి, రెవెన్యూ పరిపాలనను మరింత సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని టి.ఎల్. సంగీత తెలిపారు.

## మే 19లోపు సెమిస్టర్ ఫీజు చెల్లించాలి

**- కళాశాల కో ఆర్డినేటర్ రజని**



**చేర్యాల మే 06 (జనంసాక్షి):** చేర్యాల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయ అధ్యయన కేంద్రం విద్యార్థులు ఈ నెల 19వ తేదీలోగా తమ సెమిస్టర్ పరీక్ష ఫీజు చెల్లించాలని కేంద్రం కో ఆర్డినేటర్ రజని ఓ ప్రకటనలో తెలిపారు. డిగ్రీ 2, 4, 6 సెమిస్టర్ విద్యార్థులు ఆన్లైన్ ద్వారా ఫీజు చెల్లించవచ్చని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## రైతులకు రుణాలపై అవగాహన కల్పించాలి

**కేటీదొడ్డి మే 6 (జనంసాక్షి) :** రైతు వారోత్సవాల్లో భాగంగా బుధవారం కలూర్ తిమ్మన్ దొడ్డి గ్రామంలోని రైతు వేదికలోరైతులకు తక్కువ కాల (మధ్యకాల వ్యవసాయ రుణాలపై ప్రత్యేక అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఇండియన్ బ్యాంక్ మేనేజర్ వీరప్ప హాజరై అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా బ్యాంక్ మేనేజర్ మాట్లాడుతూ.. రైతులు సాగు ఖర్చుల కోసం ప్రైవేట్ వ్యాపారులను ఆశ్రయించి నష్టపోకుండా బ్యాంకుల ద్వారా లభించే పంట రుణాలు, పశుసంవర్ధక రుణాలు మరియు వ్యవసాయ పనిముట్ల కొనుగోలుకు ఇచ్చే మధ్యకాలిక రుణాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తక్కువ వడ్డీకే లభించే స్వల్పకాలిక రుణాల గురించి వివరించా పాడి పరిశ్రమ అభివృద్ధికి బ్యాంకులు అందిస్తున్న సహకారాన్ని తెలిపారు. రుణాలు సకాలంలో చెల్లించడం ద్వారా ప్రభుత్వ వడ్డీ రాయితీలు ఎలా పొందవచ్చో రైతులకు వివరించారు. మండల వ్యవసాయ అధికారి రాజవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. రైతులు ఆధునిక సాంకేతికతతో పాటు ఆర్థిక క్రమశిక్షణను అలవర్చుకోవాలని, బ్యాంకు రుణాలను కేవలం వ్యవసాయోత్పత్తి పెంపుకే ఉపయోగించాలని కోరారు. రుణాల కోసం సమర్పించాల్సిన పత్రాలు, అర్హతల గురించి ఏఈఓలు రైతులకు వివరించారు.

ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు (AEOs), గ్రామ రైతులు, ఇతర వ్యవసాయ శాఖ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన డీఎస్పీ నల్లపు లింగయ్య



**నారాయణపేట మే 6 (జనంసాక్షి):** నారాయణపేట జిల్లాకు కలెక్టర్‌గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన జిల్లా కలెక్టర్ సిఎచ్ ప్రియాంకను బుధవారం నారాయణపేట సబ్ డివిజ నల్ పోలీస్ అధికారి నల్లపు లింగయ్య కలెక్టర్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డిఎస్పీ పూల మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## కలెక్టర్‌ను సన్మానించిన అక్రెడిటేషన్ కమిటీ సభ్యులు



**నారాయణపేట మే 6 (జనంసాక్షి):** నారాయణపేట జిల్లా నూతన కలెక్టర్ గా బాధ్యత లు స్వీకరించిన కలెక్టర్ సి ఎచ్ ప్రియాకను బుధవారం జిల్లా అక్రెడిటేషన్ కమిటీ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువా,బొకేతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపిఆర్ఓ రషీద్, సభ్యులు రాజు, శ్రీధర్, నారాయణ, తాకి పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే ఎస్ఆర్ రెడ్డి జన్మదిన వేడుకలు



**నారాయణపేట మే 6(జనంసాక్షి):** నారాయణపేట మాజీ ఎమ్మెల్యే,బి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షుడు ఎస్.రాజేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు నారాయణపేట పట్టణ బి ఆర్ ఎస్ అధ్యక్షుడు విజయ సాగర్ ఆధ్వర్యంలో బుధవారం సింగారం చౌరస్తాలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గొడుగుగేరి ఆంజనేయ స్వామి ఆలయంలో, దర్గాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఎస్ ఆర్ రెడ్డి సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని మళ్ళీ ఎమ్మెల్యేగా గెలవాలని ఈ ప్రాంత అభివృద్ధి కి కృషి చేసే అవకాశం కల్పించాలని ప్రార్థించారు. ఈ సందర్భంలో వార్డు కౌన్సిలర్లు భరత్ నారాయణమ్మ చెన్నారెడ్డి సుదర్శన్ రెడ్డి స్టాంపు రాంరెడ్డి కన్న జగదీష్ బుల్లెట్ రాజు ప్రజలకు మిఠాయిలుపంపిణీ ,క్రీడాకారులకు పండ్లు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు.

## మున్సిపల్ కమిషనర్‌ను సన్మానించిన పాలకవర్గం



**అయిజ మే 6 (జనంసాక్షి) :** అయిజ మున్సిపల్ కమిషనర్‌గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన చంద్రశేఖర్ రావుని సన్మంచిన మున్సిపల్ పాలకవర్గం. అయిజ మున్సిపాలిటీ నూతన కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన అనంతరం మున్సిపల్ చైర్మన్ శ్రీ సీఎం సురేష్‌ని వారి ఛాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చైర్మన్,కౌన్సిలర్లు మరియు కో-ఆప్షన్ సభ్యులతో కలిసి కమిషనర్‌ని గౌరవపూర్వకంగా సన్మానించారు. అనం తరం కమిషనర్ కూడా చైర్మన్‌ని గౌరవప్రదంగా సన్మానించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ, అయిజ పట్టణ అభివృద్ధి కోసం ఒకరి కొకరు పూర్తి స్థాయిలో సహకరించుకుంటూ, అందరం కలిసికట్టుగా పని చేసి పట్టణ అభివృద్ధికి సహకరించుకుందామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్‌తో పాటు బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులను అభినందించిన జిల్లా కలెక్టర్



**మక్తల్,మే06(జనంసాక్షి):**పదవ తరగతి ఫలితాల్లో అద్భుతమైన ప్రతిభ కనబరిచి,అత్యుత్తమ మార్కులు సాధించిన మక్తల్ అక్షర హైస్కూల్ విద్యార్థులను జిల్లా కలెక్టర్ సిహెచ్ ప్రియాంక అభినందించారు. విద్యార్థుల కృషిని, క్రమశిక్షణను కలెక్టర్ కొనియాడారు. ఇదే పట్టుదలతో భవిష్యత్తులో మరింత కష్టపడి చదివి, ఉన్నత శిఖరాలను అధిరోహించి తల్లిదండ్రులకు, పాఠ శాలకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రమేష్, డైరెక్టర్ రాఘ వేందర్ పాఠశాల అడ్వైజర్ భాస్కర్, పిఇటి జగదీష్ విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు

- ట్రాఫిక్ సిగ్నల్స్‌ని ఓపెన్ చేసిన జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి పాటిల్
- నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి





**నాగర్‌కర్నూల్, మే 6 (జనంసాక్షి):** నాగర్ కర్నూల్ టౌన్ శ్రీపురం చౌరస్తాలో జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి పాటిల్ మరియు నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి తో కలిసి ట్రాఫిక్ సిగ్నల్స్ ని ఓపెన్ చేయడం జరిగింది. మారుతున్న కాలానికి అనుగుణం గా టౌన్‌లో ట్రాఫిక్ సమస్యలు రాకుండా ట్రాఫిక్ సిగ్నల్స్‌ని ఏర్పాటు చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలనే ఆలోచన మీద ట్రాఫిక్ సిగ్నల్స్‌ని ఏర్పాటుచేసి ఓపెన్ చేయడం జరిగింది అని జిల్లా ఎస్పీ తెలిపారు. ట్రాఫిక్ సిగ్నల్స్ శ్రీపురం చౌరస్తా నందు మరియు గవర్నమెంట్ హాస్పిటల్ నందు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ డిఎస్పి శ్రీని వాస్ నాగర్కర్నూల్ ఎస్ఐ గోవర్ధన్, ట్రాఫిక్ ఆర్ఎస్ఐ కళ్యాణ్ మునిసిపల్ కమిషనర్ నాగిరెడ్డి, నాగర్ కర్నూల్ మున్సిపల్ చైర్మన్ సునీంద్రతోపాటు ట్రాఫిక్ సంబంధించిన పోలీస్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## సైబర్ నేరగాళ్లు ఉచ్చులో.. జర జాగ్రత్త : ఎస్సై వెంకటేష్ గౌడ్



**పెబ్బేరు మే 6 (జనంసాక్షి) :** పెబ్బేరు పుర పరిధి లోని సరోజిని హాస్పిటల్ సైబర్ నేరాల గురించి బుధవారం పెబ్బేర్ ఎస్ ఐ వెంకటేష్ గౌడ్ ప్రజల్లో అవగాహన కల్పించారు. ఒక పోలీసు అధికారి మీకు ఫోన్ చేసి మీ ఆధార్ గురించి మాట్లాడితే, స్పందించకండి. వాట్సప్ లేదా ఎస్ఎంఎస్ ఉపయో గించి మిమ్మల్ని సంప్రదిస్తే, ప్రతిస్పందించవద్దు. ఎవరైనా మీకు కాల్ చేసి, వారు పొరపాటున మీ యుపిఐ ఐడికి డబ్బు పంపారని, వారు తమ డబ్బును తిరిగి ఇవ్వాలని కోరితే, ప్రతిస్పందించ వద్దు.. గందరగోళంగా ఉంటే మీ ఫోన్ స్విచ్ ఆఫ్ చేసి ఆ నంబర్‌ని బ్లాక్ చేయండి. నీలం రంగులో వ్రాసిన ఏ లింక్‌ను ఎప్పుడూ నొక్కకండి.

మీకు అత్యున్నత పోలీసు, సిబిఐ లేదా ఐటీ డిపార్ట్ మెంట్ నుండి నోటీసు వచ్చినప్పటికీ, ఆఫ్‌లైన్‌లో ధృవీకరించండి. అటువంటి లేఖలు అధీకృత ప్రభుత్వ పోర్టల్‌ల నుండి వచ్చాయో లేదో ఎల్ల ప్పుడూ తనిఖీ చేయండి. డిజిటల్ పరిశుభ్రత విషయంలో, మీ చిరునామా, స్థానం, ఫోన్, ఆధార్, పన్ డేట్ ఆఫ్ బర్త్, లేదా ఏదైనా వ్యక్తిగత వివరాల ను ఫోన్ లేదా సందేశాల ద్వారా ఎవరితోనూ పంచుకోవద్దు. కాల్‌లో మీ పేరును గుర్తించడానికి కూడా నిరాకరించండి. వారు మీకు కాల్ చేసినం దున, వారు మీ పేరు, నంబర్, మీరు 'ధృవీకరించా లని' కోరుకునే ఏవైనా వివరాలను తెలుసుకోవాలని వారికి చెప్పండి. వారు మీ వివరాలను కలిగి ఉన్నప్పటికీ, నిర్ధారించవద్దు లేదా తిరస్కరించవద్దు లేదా ఏదైనా సంభాషణలో చిక్కుకోవద్దు. కేవలం డిస్‌కనెక్ట్ చేసి బ్లాక్ చేయండి. ఈ సందర్భాలలో ఇలాంటి వాటిలో ప్రతి ఒక్కటి, మిమ్మల్ని మీరు రక్షించుకునే విధానం చాలా సులభం. కాల్ కట్ చేయండి, నంబర్‌ను నోట్ చేసి బ్లాక్ చేయండి. కాల్ సమయంలో ఎటువంటి నంబర్లను నొక్కవద్దు; వారి మాట వినవద్దు. కాల్ కట్ చేసి, నంబర్‌ను బ్లాక్ చేయండి. గుర్తుంచుకోండి, వారు మీపై ఒత్తిడి తెచ్చినా, మిమ్మల్ని భయపెట్టినా లేదా వెంటనే చర్య తీసుకోమని లేదా ప్రతిస్పందించమని బలవంతం చేస్తే, అది స్కామ్.. ఏదైనా బ్యాంకు సంబంధిత లావాదేవీల కోసం మీ స్మార్ట్‌ఫోన్‌ను ఉపయోగించ కూడదనేది ఆచరణాత్మక పరిష్కారాలలో ఒకటి; బదులుగా, పాత కీప్యాడ్ రకాన్ని ఉపయోగించండి.. పైన పేర్కొన్నవన్నీ ఉన్నప్పటికీ, మీరు చిక్కుకు పోయినట్లయితే, ఎటువంటి సంకోచం లేకుండా పెబ్బేరు పోలీస్ స్టేషన్ సందర్శించండి/డైల్ 100/ 1930/ Cybercrime.gov.in నివేదించండని అవగాహన కల్పించారు.

## ఈనెల పది నుండి గాధిర్యాల్ ఆంజనేయస్వామి బొడ్రాయి పండుగ వేడుకలు



**మహమ్మదాబాద్,మే 06 (జనంసాక్షి) :** మండలంలోని గాధిర్యాల్ గ్రామంలో వెలిసిన,శ్రీఆంజనేయ స్వామి బొడ్రాయి జాతర ఉత్సవాలను వేలాది భక్తులతో ఘనం గా జరుపుకుంటారు. ఈనెల10న సుప్రభాతం,గణపతి పూజ పార్వతి పరమేశ్వరుల కళ్యాణం,11న యోగశాల ప్రవేశం,అభిషేకం, హనుమాన్ హోమం,12న తెల్లవారు జామున,రథోత్సవం,పల్లకిసేవ,సాయంత్రం బొడ్రాయి బోనాలు ఈమూడు రోజుల పాటు.జరుపుకునే శ్రీఆంజనేయస్వామి ఆలయం వేలాది మంది భక్తులతో. కిటకిటలాడుతుంటుంది. వివిధ గ్రామాల నుంచి భక్తులు తరలివచ్చి.స్వామివారిని దర్శించుకుని.ప్రత్యేక పూజలు పాల్గొని.భక్తులు తీరక్కమొక్కులు తీర్చుకుంటారు. గాధిర్యాల్ గ్రామ ఊరి చివరన.ఉన్న గంగ మాతకు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. 50 లక్షలతో గాధిర్యాల్ శ్రీఆంజనేయస్వామి ఆలయ నిర్మాణం. గ్రామప్రజల దాతల సహకారంతో, ఎంతో కష్టపడి భక్తితో శ్రీఆంజనేయస్వామి ఆలయ నిర్మాణం. సుమారు 50,లక్షలతో పూర్తి చేసాం. ఆలయం నిర్మాణం పూర్తి చేసి సుమారు 9 సంవత్సరాలు కావస్తుంది. అప్పటినుండి ఇప్పటివరకు.ప్రతి సంవత్సరం శ్రీఆంజనేయస్వామి బొడ్రాయి పండుగను జాతర ఉత్సవాలుగా, జరుపుకోవడం జరుగుతుంది. గ్రామ ప్రజలు,గ్రామ పెద్దలు కలిసి ఈజాతర ఉత్సవాలను ఘనం గా నిర్వహిస్తారు. ఈసంవత్సరంలో జరగబోయే జాతర ఉత్సవాలను గ్రామస్తు లంతా కలిసి మా గ్రామంలో ప్రతిఇంట్లో అంజలయ్య, అంజి లమ్మ,పేరు గలవారు అధిక సంఖ్యలో ఉంటారు.ఎలాంటి చెడుకు దారినివ్వకుండా.ఈజాతరకు వివిధ గ్రామాల నుండి తరలివచ్చిన భక్తులతో కలిసి ఈజాతర ఉత్సవాలను ఘనంగా జరుపుకోవాలి. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని విద్యార్థులను విజయవంతం చేయాలి. శ్రీఆంజనేయస్వామి జాతర ఉత్సవాల సందర్భంగా, గ్రామంలో ఉన్న మహిళా భక్తులంతా కలిసి. ప్రతి ఇంట్లో నుంచి మహిళలు బోనం ఎత్తుకొని, ఊరుచుట్టూ ప్రత్యక్షనలు చేస్తారు. పోతురాజుల విన్యాసాలతో భక్తుల ఆటపాటలతో బోనాలు ఘనంగా ఊరేగించి బొడ్రాయి చుట్టూ బోనాలతో ప్రతిక్షణాలు చేస్తారు. గాధిర్యాల్ గ్రామంలో ఈనెల 10, 11, 12, తేదీలలో జరగబోయే శ్రీఆంజనేయస్వామి జాతర ఉత్సవాలను, కుల, మతాలతో,సంబంధం లేకుండా గ్రామ ప్రజలంతా కలిసి మెలసి గ్రామ పెద్దల సహకారంతో,ఈజాతర ఉత్సవాలను ఘనంగా జరుపుకుంటే బాగుంటుంది. జి.చంద్రయ్య అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు తరలివచ్చిన భక్తులకు ప్రత్యేక వసతులు శ్రీఆంజనేయస్వామి జాతర ఉత్సవాలను చూసేందుకు వివిధ గ్రామాల నుంచి తరలివస్తున్న ఆంజనేయ స్వామి భక్తులకు ప్రత్యేక వసతులు ఏర్పాట్లుచేశాం.గత సంవత్సరం కంటే,ఈసంవత్సరంలో జరగబోయే ఆంజనేయ స్వామి జాతర ఉత్సవాలకు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనే అవకాశం ఉంది. వేలాది మంది భక్తులు తరలివచ్చి. స్వామివారి పూజలో పాల్గొనాలి.

# 210 కోట్లతో మక్తల్...పేట 4లైన్ రోడ్డు పనులు

**- మంత్రి శ్రీహరి**



**నారాయణపేట జిల్లా బ్యూరో మే 6(జనం సాక్షి):** నారాయణపేట నుంచి మక్తల్ వరకు 210 కోట్లతో త్వరలో 4 లైన్ రోడ్డు పనులు ప్రారంభిస్తున్నట్లు రాష్ట్ర మత్స్య,పాడి పరిశ్రమ,యువజన క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. బుధవారం మక్తల్ నియోజకవర్గం ఉట్కూరు మండలం మల్లేపల్లి గ్రామానికి వెళ్లే పి.డబ్ల్యు.డి రహదారిపై రోడ్డు కం డ్యామ్ నిర్మాణానికి ఆయన శంకుస్థాపనచేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీహరి మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు ప్రజల కోసం పనుల పరిష్కారం కోసం కృషి చేయాలన్నారు. ఎన్నికలప్పుడే పని చేసే పరిస్థితి ఒకప్పుడు ఉండేదనీ 2 కోట్ల బడ్జెట్‌తో 60 పైపులతో మల్లేపల్లి వద్ద రోడ్డు వేస్తున్నామన్నారు. ఈ వంతెనను సాంకేతిక నైపుణ్యంతో కడుతున్నామన్నారు. చిన్న పొర్ల పెద్ద పొర్ల మధ్యలో 40 పైపులతో వంతెన నిర్మిస్తున్నామనీ తెలిపారు. వర్షాకాలం లోపే బ్రిడ్జ్ నిర్మాణం పూర్తెతుందన్నారు. మేము ఫోటోల కోసం, పబ్లిసిటీ కోసం చేయ డం లేదు ఇది మా బాధ్యత అని తెలిపారు. నియోజకవర్గ ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉంటానని అన్నారు. 210 కోట్లతో నారాయణపేట -మక్తల్ మధ్యలో 4 లేన్‌ల రహదారి పనులు త్వరలో ప్రారంభం చేస్తున్నామన్నారు. ఉట్కూర్ మండలంలో అవుసలోని పల్లి, మాక్దూమ్ పురం రెండు గ్రామాలను రెవిన్యూ గ్రామాలుగా ఫైల్ తయారు చేయాలని కలెక్టర్‌కు ఆదేశించామని తెలిపారు. ప్రతీ గ్రామానికి రేషన్ దుకాణం ఉండాలనీ, అర్హులైన ప్రతీ ఒక్కరికీ కొత్త రేషన్ కార్డు లు ఇచ్చామనీ మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

# ఎండల తీవ్రత దృష్ట్యా ప్రజల అప్రమత్తంగా ఉండాలి

**- జిల్లా నోడల్ అధికారి డాక్టర్ వంశీకృష్ణ**



**వీపనగండ్ల మే 7 (జనంసాక్షి) :** వీపనగండ్ల మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆషాడే సమావేశం సామాజిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా నోడల్ అధికారి డాక్టర్ వంశీకృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా నోడల్ అధికారి డాక్టర్ వంశీకృష్ణ, డాక్టర్ రాజశేఖర్, మాట్లాడుతూవేసవి లో ఎండ తీవ్రత చాలా ఎక్కువగా ఉన్నందున ఫీల్డ్ లో విధులు నిర్వహించే ఆరోగ్య సిబ్బంది, గ్రామాల ప్రజలు వడదెబ్బకి గురి కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి అన్నారు. ఓఆర్ ఎస్ పాకెట్లు, పారాసిటమాల్ కావలిసిన ఎమర్జెన్సీ మెడిసిన్, డిపో కేంద్రాలు (అంగన్వాడీ, గ్రామపంచాయత్ మరియు మహిళా సంఘాలు మొదలగుడిపో కేంద్రాలను) ప్రతి ఆశ కార్యకర్త దగ్గర ఓఆర్ఎస్, పారాసిటమాల్ ఎమరెన్సీ మందులు అందుబాటులో ఉండేలా ఏర్పాటు చేయాలని క్షేత్రస్థాయి సిబ్బందికి ఆశలకు సూచించారు. (ఐఎంఐ) మిషన్ ఇంద్రధనుష్ ప్రోగ్రామ్‌లో భాగంగా మిస్డ్ గర్భవతులు మరియు "0 - 5 సంవత్సరాల" పిల్లలకి టీకాలు పకడ్బందీగా నిర్వహించాలన్నారు. పనికి ఆహారం పథకం" లో పని చేసే వారికి అవగాహన కల్పిస్తు కావలసిన ఎమర్జెన్సీ మందులు అందుబాటులో ఉండేలా చూడాలి అని సూచించారు. ఆయుష్ డాక్టర్స్ ,సూపర్వైజర్స్ మరియు ఆరోగ్య కార్యకర్తలు,అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆశ కార్యకర్తలు వారి టార్గెట్ లు సకాలంలో పూర్తిచేయాలన్నారు. అత్యవసర సమయం లో ఆసుపత్రికి తరలించాలని సూచించారు. ఎన్‌సిడి స్క్రీనింగ్, ఆసుపత్రి ప్రసవాలు, ఏఎంసి రిజిస్ట్రేషన్ టార్గెట్‌ల వారీగా పూర్తిచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆయుష్ డాక్టర్లు, శ్వేత, కరుణాశ్రీ, భాగ్య శ్రీ, మౌనిక మరియు కేశవులు హెచ్ ఈ,సునాధ పి హెచ్ ఎన్, కళమ్మ, విజయకుమారి సూపర్వైజర్స్, డీఈవో రాఘవేందర్, ఏఎన్ఎంలు, ఆశలు పాల్గొన్నారు.

# వరి కొనుగోళ్లలో రైతులకు ఇబ్బందులు కలగకూడదు



**కేటీదొడ్డి, మే 06 (జనంసాక్షి) :** మండలంలోని రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారం, ఎటువంటి జాప్యం లేకుండా సజావుగా కొనుగోలు చేయాలని తహసీల్దార్ కర్ణాకర్ అధికారులు ఆదేశించారు. బుధవారం కేటీదొడ్డి మండల కేంద్రంలోని రైతు వేదికలో వరి కొనుగోలు ప్రక్రియపై సంయుక్తంగా సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కొనుగోలు కేంద్రాల ఇన్‌చార్జ్‌లు, ఏఈఓలు మరియు సంబంధిత సిబ్బంది సమన్వయంతో పనిచేసి రైతులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని స్పష్టంచారు రైతులు ధాన్యాన్ని ఆరబోసి నిబంధనల మేరకు తేమ శాతం ఉండేలా చూసుకోవాలని, కేంద్రాల వద్ద తేమ కొలిచే యంత్రాలను పక్కాగా వినియోగించాలని సూచించారు. ధాన్యం సేకరణలో పారదర్శకత పాటించాలని, రికార్డులను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేస్తూ రైతులకు సకాలంలో చెల్లింపులు జరిగేలా చూడాలన్నారు. మండే ఎండల దృష్ట్యా కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు తాగునీరు, నీడ వంటి కనీస వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు. సమీక్ష అనంతరం అధికారులు కేటీదొడ్డి గ్రామంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని స్వయంగా సందర్శించారు. అక్కడ జరుగుతున్న ధాన్యం తూకం, గన్నీ బ్యాగుల లభ్యత మరియు నిల్వ విధానాన్ని నిశితంగా పరిశీలించారు. రైతులు దళారుల చేతిలో మోసపోకుండా, ప్రభుత్వం కల్పించిన మద్దతు ధరను సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు (ూజుూం), కొనుగోలు కేంద్రాల ఇన్‌చార్జ్‌లు, ఱాావీ, జజలు మరియు ఇతర శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# పాలిటెక్నికల్ డిప్లమా కోర్సుకు బాలికలు దరఖాస్తు చేసుకోండి

**- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్**



**గద్వాల నడిగడ్డ, మే 6 (జనంసాక్షి) :** దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ ప్రభుత్వ మహిళా సాంకేతిక శిక్షణా సంస్థలో 2026-27కు పాలిటెక్నిక్ డిప్లొమా కోర్సులకు అర్హత గల బాలికల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్ నందు 3 సంవత్సరాల పాలిటెక్నిక్ డిప్లమా కోర్సులకు 2026-27 విద్యా సంవత్సరానికి తల్లిదండ్రుల కోల్పోయిన అనాధ బాలికలు, నిరాశ్రయులు,చైల్డ్ హోమ్స్,మహిళా సంస్థలలో ఉన్న బాలికలు,అక్రమ రవాణాకు గురైన బాధితులు, దివ్యాంగ బాలికలకు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ సంస్థలో సివిల్, ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్, కంప్యూటర్, ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్, సెమీకండక్టర్ టెక్నాలజీ, ల్యాండ్‌స్కేప్ డిజైన్ వంటి డిప్లొమా కోర్సులు అందు బాటులో ఉన్నాయని, ప్రతి కోర్సులో 60 సీట్ల చొప్పున మొత్తం 360 సీట్లు ఉన్నాయని చెప్పారు. ఈ మొత్తం సీట్లలో 70% సీట్లు అనాధ, నిరాశ్రయ బాలికలకు కేటాయించబడినట్లు, అలాగే 3% సీట్లు దివ్యాంగులకు కేటాయించినట్లు తెలిపారు. అర్హతగా కనీసం పదవ తరగతి ఉత్తీర్ణత ఉండాలని, పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్ష రాయకపోయినా దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఎంపికైన అభ్యర్థులకు ఉచిత విద్యతో పాటు వసతి సౌకర్యం కూడా కల్పించబడుతుందని తెలిపారు. కుల, ఆదాయ ధృవీకరణ పత్రాలు (అనాధలకు మినహాయింపు), తల్లిదండ్రుల మరణ ధృవీకరణ పత్రం, సంబంధిత సంస్థ నుండి బోనఫైడ్ సర్టిఫికేట్, టీసీ, అధ్యయన ధృవీకరణ పత్రం,పదవ తరగతి మార్కుల మెమో సమర్పించాలన్నారు. అభ్యర్థులు అవసరమైన ధృవీకరణ పత్రాలతో పాటు పూర్తి చేసిన దరఖాస్తులను మే 25,2026లోగా హైదరాబాద్‌లోని డైరెక్టర్, మహిళాభివృద్ధి & శిశు సంక్షేమ శాఖ 8-3-222, మధురానగర్, సారథి స్టూడియో సమీపంలో, యూసఫ్ గూడ,అమీర్‌పేట్, హైదరాబాద్ 500038 కార్యాలయానికి పంపించాలని సూచించారు. మరిన్ని వివరాలకు గద్వాల పాత కలెక్టరేట్‌లోని బాలరక్షా భవన్‌ను సంప్రదించవచ్చని కలెక్టర్ తెలిపారు.

# ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో రైతు వారోత్సవాలు




**పెబ్బేరు మే 6 (జనంసాక్షి) :** పెబ్బేరు వ్యవసాయ మార్కెట్ కమిటీలో బుధవారం ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా రైతు వారోత్సవాలు నిర్వహించారు. చైర్మన్ గౌని ప్రమోదిని రెడ్డి, వైస్ చైర్మన్ ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి అధ్యక్షతన రైతులకు సేవలు, వ్యవసాయ ఉత్పత్తులపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తుందని, వరి పండించే రైతులకు ఒక క్వింటాల్ రూ.2389తో పాటు 500 రూపాయలు బోనస్‌గా, మొక్కజొన్న పండించే రైతులకు ప్రభుత్వం మద్దతు ధర 2,400 రూపాయలు అందజేస్తుందని, ప్రతి రైతుకు మొక్కజొన్న పంట ఒక ఎకరానికి 30 నుంచి 40 క్వింటాళ్ల దిగుబడి వస్తుందని తెలిపారు. ప్రతి రైతు కూడా పంట మార్పిడి చేయడం వల్ల రైతులు అధిక దిగుబడులు, లాభాలు వస్తాయని రైతులకు తెలిపారు. ప్రస్తుతం పెబ్బేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ నందు వరి మరియు మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని తెలిపారు. బ్యాంక్‌లో తక్కువ వడ్డీ రేట్లతో పంట రుణాలు ఇస్తున్నారని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్,వైస్ చైర్మన్ సుమిత్ర సింగిల్ విండో చైర్మన్ గౌని కోదండ రాంరెడ్డి, వైస్ చైర్మన్ ఆంజనేయులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, ఎంపీడీఓ, అగ్రికల్చర్ అధికారులు, SBI మేనేజర్, మార్కెట్ కార్యదర్శి, సింగిల్విండో సీఈఓ, ఏపీఎంలు, ఐకేపీ,మెప్మా సంఘాల సభ్యులు, కాంగ్రెస్ నాయకులు యుగేందర్ రెడ్డి, రంజిత్ కుమార్, ఎల్లారెడ్డి, రైతులు పాల్గొన్నారు.

# హిందూ ధర్మం విశిష్టతను ప్రతి ఒక్కరు తెలుసుకోవాలి

**- హిందూ సమ్మేళన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ప్రవక్తలు**





**రేగోడు, మే 06 (జనంసాక్షి) :** హిందూ ధర్మం విశిష్టతను ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని, అదే విధంగా హిందూ ధర్మాన్ని పాటించాలని శ్రీశ్రీశ్రీ వీరధర్మజ స్వామి, శ్రీమతి అనసూయ రెడ్డి, డాక్టర్ గంగా కాశీనాథ్ విద్యావేత్తలు తెలిపారు. మంగళ వారం మండల కేంద్రమైన రేగోడ్‌లోని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయ ప్రాంగణంలో హిందూ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. సమ్మేళనంలో భాగంగా ముఖ్య అతిథులుగా పాల్గొన్న ప్రవక్తలు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు హిందూ సంప్రదాయాలను పాటిస్తూ హిందువుగా నిలబడాలని గడప లోపలే కులం గడప దాటితే హిందువులం అంటూ ధర్మాన్ని రక్షిస్తే ధర్మమే మనల్ని రక్షిస్తుందని వారు తెలిపారు. సమయాన్ని బట్టి ప్రతి భక్తుడు దేవాలయాలను దర్శించుకోవాలని చెప్పారు హిందువులంతా సంఘటితమైతే సమీప భవిష్యత్తులో భారత్ విశ్వగురు స్థానంతో పూర్వ వైభవాన్ని సంతరించుకోవడం ఖాయం అన్నారు హిందూ సమ్మేళనం సభ ద్వారా రేగోడ్ పౌరుల్లో ప్రేరణ శక్తిని రగిలించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హిందుబంధువులు, మహిళలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామ్ పాలి క్లీనింగ్ ప్రారంభించిన మంత్రి



అమరచింత ఆత్మకూరు (జనంసాక్షి): పట్టణ కేంద్రంలోని మున్సిపాలిటీలో బుధవారం పాత కరెంట్ ఆఫీస్ దగ్గర నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీరామ్ పాలి క్లినిక్‌ను రాష్ట్ర క్రీడలు యువజన సర్వీసుల పాడి పరిశ్రమ అభివృద్ధి మత్స్య పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ప్రజలు అందుబాటులో ఉన్న క్లినిక్లను వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ రహమతుల్లా మున్సిపల్ చైర్మన్ నాగమణి వైస్ చైర్మన్ నల్గొండ శ్రీనివాసులు కౌన్సిలర్ కోట్ల తిరుపతయ్య సద్దల తులసి దండుశీను గాడి కృష్ణమూర్తి వనపర్తి జిల్లా కార్యదర్శి తులసిరాజు వెంకట రాములు కో ఆప్షన్ సభ్యులు జహంగీర్ బంగారు భాస్కర్ జూరాల సర్పంచ్ నర్సింలు బలరాం రమేష్ రాజేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గోవింద క్షేత్రానికి ఏ.సీ బహుకరణ

**- దాతృత్వం చాటుకున్న విద్యుత్ ఉద్యోగి బి.దశరథం**



నాగర్ కర్నూల్, మే 6 (జనంసాక్షి):నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో గల(గోవింద క్షేత్రం) శ్రీలక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయానికి హౌసింగ్ బోర్డ్ లోని వెంకటేశ్వర కాలనీ కమిటీ కార్యదర్శి విద్యుత్ శాఖ ఉద్యోగి బి.దశరథం, వరలక్ష్మి దంపతులు1.5 టన్నుల ఎల్.జీ. ఏసీని దేవాలయానికి బుధవారం నాడు బహుకరించారు. 50 వేల రూపాయల విలువగల ఏసీని దేవాలయ కమిటీ కార్యదర్శి ఏం. నాగరాజు కోశాధికారి బాలరాజు, కమిటీ సభ్యులు లక్ష్మీ నరసింహ గౌడ్, రమేష్, చారి, లక్ష్మా రెడ్డి, చిగుళ్ళపల్లి రమణకుమార్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఆలయ పూజారికి దేవాలయంలో అందజేశారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి, శాలువలు తీర్థ ప్రసాదం అందజేశారు. ఆలయ అభివృద్ధికి తోడ్పడుతున్న వారి కుటుంబానికి స్వామివారి కృపా కటాక్షాలు ఎల్లవేళలా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర కాలనీ సభ్యులు, గోవింద క్షేత్ర కమిటీ సభ్యులు, భజన మండలి సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులు సద్వినియోగం చేసుకోవాలి

**- పేట ఎంపీడీవో క్రాంతి కుమార్**



పెద్ద శంకరంపేట ఏప్రిల్ 6 (జనంసాక్షి) : గ్రామాలలో ఉపాధి హామీ పనులను ఉపాధి హామీ కూలీలు సద్వినియోగం చేసుకోవాలని పెద్ద శంకరంపేట ఎంపీడీవో క్రాంతి కుమార్ అన్నారు. బుధవారం పెద్ద శంకరంపేట మండల పరిధిలోని మల్కాపూర్ గట్టు కింది తాండ గ్రామాలలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కూలీలతో మాట్లాడుతూ మెసేజ్ కాలం దృష్టిలో ఉంచుకొని తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అనంతరం ఆయా గ్రామాల పరిధిలోని నర్సరీలను వారు పరిశీలించారు.. ఈ కార్యక్రమంలో ఈజీఎస్ ఏపీవో సంతోష్ కుమార్, ఈసీ నవాజుద్దీన్, పంచాయతీ కార్యదర్శి స్వప్న, ఫీల్డ్ అసిస్టెంట్ నరసింహులు తదితరులు పాల్గొన్నారు.



## భారతదేశంలో బాగా డిమాండ్ ఉన్న వాణిజ్య పంటలను సాగుచేసి అత్యధికంగా లాభాలు పొందండి

**- వరికి ప్రత్యామ్నాయ పంటల వైపు దృష్టి సారించండి**
**- రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జి.చిన్నా రెడ్డి**
**- రాబోయే తరానికి ఆరోగ్యవంతమైన వ్యవసాయ భూమిని అందించేందుకు రైతులు సాయిల్ హెల్త్ కార్డుకు దరఖాస్తు చేసుకోండి**
**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**





**జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ..**

వనపర్తి బ్యూరో మే 6 (జనంసాక్షి) : ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా బుధవారం స్థానిక దాచ లక్ష్మయ్య ఫంక్షన్ హాల్లో జిల్లా ఉద్యానవనాలు మరియు పట్టు పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పంటల మార్పిడిపై రైతులకు ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తో పాటు ప్రణాళికా సంఘం అధ్యక్షులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా డా. జి. చిన్నా రెడ్డి మాట్లాడుతూ 140 కోట్ల మంది జనాభా కలిగిన భారత దేశంలో ప్రజలకు అవసరమైన మేరకు ఆయిల్ గింజలు, పప్పు దినుసులు లేవని వాటిని ఇతర దేశాల నుండి దిగుమతి చేసుకోవటానికి మన ఫోరెన్సిక్ నిల్వలు బయటి దేశాలకు వెళ్లి పోతున్నాయని చెప్పారు. అందుకే మన దేశంలోనే ఆయిల్ గింజలు సాగు చేయడానికి ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందన్నారు.నూనె గింజల్లో అత్యధికంగా ఆయిల్ వచ్చే పంట కేవలం పామాయిల్ పంటకే ఉందని, అత్యధికంగా లాభసాటి పంట ఏదైనా ఉందంటే అది పామాయిల్ పంట అని కొనియాడారు. అందుకే రైతులు వరి పంట కాకుండా పామాయిల్, పప్పు గింజలు, కూరగాయల వైపు దృష్టి మళ్లించాలని సూచించారు. తన 90 ఎకరాల పొలంలో 75 ఎకరాలు పామాయిల్ సాగు చేస్తున్నట్లు తెలిపారు.

పామాయిల్ సాగుకు ప్రభుత్వం మొక్కకు సబ్సిడీ నుంచి ఎరువులు, డ్రిప్, గుంతలు తవ్వడానికి, 4 సంవత్సరాల పాటు అంతర్ పంట సాగుకు సైతం ప్రభుత్వం సబ్సిడీనిస్తుందని అన్నారు. రైతులు పామాయిల్ పంట సాగు చేసి దాదాపు 30 సంవత్సరాల పాటు అత్యధికంగా లాభాలు పొందాలని సూచించారు.

రైతులు తమ భూములను సారవంతంగా ఉంచుకొని వరి కి బదులు ప్రత్యామ్నాయ పంటల వైపు అవగాహన కల్పించడానికి ఈ అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ప్రతి రైతు భూసారా కార్డుకు దరఖాస్తు చేసుకోవాలని అదేవిధంగా ప్రతి ఒక్కరు రైతు ఉత్పత్తిదారుల సంస్థలో సభ్యత్వం తీసుకోవాలని తద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు అందించే అనేక పథకాలకు అర్హత సాధిస్తారని సూచించారు. అదేవిధంగా ప్రతి రైతు కిసాన్ క్రెడిట్ కార్డు పొందటం, సహకార సంఘంలో సభ్యత్వం తీసుకోవడం వంటివి చేయాలని చెప్పారు.

పామాయిల్ పంట వేసుకునేందుదుకు ముందుకు వచ్చే రైతులకు ప్రత్యేక బస్సు ఏర్పాటు చేసి పామాయిల్ సాగు చేస్తున్న రైతుల వద్దకు తీసుకువెళ్లి అవగాహన కల్పిస్తామని చెప్పారు. రైతులు వరి మాత్రమే కాకుండా ఇతర పంటల సాగు వైపు దృష్టి సారించాలని కోరారు.రైతు కమిషన్ సభ్యురాలు భవాని రెడ్డి, ప్రత్యేక నోడల్ అధికారి ప్రసాద్ రావు, మాజీ జాయింట్ డైరెక్టర్ వ్యవసాయ శాఖ కృపాకర్ రెడ్డి, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త రాజేందర్ రెడ్డి, వీణా, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి విజయ్ భాస్కర్, మార్కెటింగ్ అధికారి స్వరణ్ సింగ్, తహసీల్దార్ రమేష్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, రైతులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకకు హాజరైన అలంపూర్ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ



ఎర్రవల్లి, మే 6 (జనంసాక్షి): జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గంలోని ఎర్రవల్లి మండలం కోదండాపురం గ్రామానికి చెందిన చిన్న మాదన్న కుమారుడు (సురేష్ కుమార్ - రక్షిత) ల నందు వివాహానికి ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి ఎమ్మెల్యే విజయుడు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది. జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గంలోని ఎర్రవల్లి మండలం కోదండాపురం గ్రామానికి చెందిన నాగేష్ కుమారుడు వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ తిమ్మప్ప స్వామి దేవాలయం సందర్శించుకున్న పరిశ్రమల శాఖ డీఎం



మల్దకల్ మే 6(జనంసాక్షి): జోగులాంబ గద్వాల జిల్లా పరిశ్రమల శాఖ మేనేజర్ రామలింగేశ్వర గౌడ్ బుధవారం మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని సందర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు దేవాలయ విశిష్టతను వివరించి స్వామివారి శేష వస్త్రాన్ని బహుకరించారు. పర్యాటక శాఖ అభివృద్ధిలో భాగంగా డిఎం శ్రీ తిమ్మప్ప స్వామి దేవాలయంతో పాటు చింతలముని దేవాలయం సందర్శించారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు మధుసూదనాచారి,రవిచారి, గ్రామస్తులు ఉప్పరి గోపాలు పాల్గొన్నారు.

## ఐకెపి మహిళల ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం

**- ఐకెపి వరి కొనుగోలు కేంద్రం ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ సీఎం సురేష్, వైస్ చైర్మన్ మాల నర్సింహులు**

అయిజ మే 6 (జనంసాక్షి) : అయిజా మున్సిపాలిటీ పరిధిలోని తిక్క వీరేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో ఐకెపి మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని మున్సిపల్ చైర్మన్ సీఎం సురేష్, కమిషనర్ చంద్రశేఖర రావు, మున్సిపల్ కౌన్సిలర్లతో కలిసి ప్రారంభించారు. రైతులు పండించిన ధాన్యానికి మద్దతు ధర కల్పించడమే లక్ష్యంగా ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని వారు తెలిపారు . రైతులు దళారులను ఆశ్రయించి నష్టపోకుండా, నేరుగా ప్రభుత్వం నిర్ణయించిన ధరకే తమ పంటను విక్రయించుకునేలా చూడటం ఈ కేంద్రం యొక్క ప్రధాన ఉద్దేశం. ఐకెపి మహిళా సంఘాల పర్యవేక్షణలో పారదర్శకంగా ధాన్యం సేకరణ జరుగుతుందని, రైతులు తమ పంటను ఇక్కడే అమ్ముకొని ఆర్థికంగా లబ్ధి పొందాలని ఈ సందర్భంగా చైర్మన్ సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ తిరుమలేష్, రజాక్, శివ, డా.కృష్ణ, కో ఆప్షన్ సభ్యులు నాగన్న గౌడ్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మల్లికార్జున రెడ్డి, యువజన నాయకులు, మహిళా సంఘాల వారు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాను ఆకస్మిక తనిఖీ చేసిన వార్డు కౌన్సిలర్ అల్కూరి పావని



మక్తల్, మే 06 (జనంసాక్షి) : మక్తల్ మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డులో అంగన్వాడీ కేంద్రంను స్థానిక వార్డు కౌన్సిలర్ అల్కూరి పావని ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడి కేంద్రంలో చిన్నారులకు పౌష్టికాహారం సరిగా అందుతుందా లేదా అని ఆరా తీశారు. దీంతోపాటు చిన్నారుల ఎదుగుదల సరిగా ఉందా లేదా, వయసుకు తగిన బరువు ఉన్నారా లేదా అని పరిశీలించారు. అంగన్వాడీలకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి అందుతున్న సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడీల జీతాల పెంచామని, అతి త్వరలో అంగన్వాడీలలో చిన్నారులకు ప్రీ ప్రైమరీ ప్రారంభించే ఆలోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉన్నట్లు వివరించారు.మంత్రి వాకిటి శ్రీహరి చొరవతో నియోజకవర్గంలోని అన్ని అంగన్వాడీలకు సొంత భవనాలు అందించి, అతి త్వరలో వాటికి మహర్దశ తీసుకొస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న 16వ వార్డు నాయకులు మహమ్మద్ రంజాన్ రాజా, అన్నంపల్లి రమేష్, వల్లంపల్లి ప్రవీణ్ కుమార్, అమ్రేష్, కడేచూర్ రాజేష్, దామరగిద్ద రాము, నీలి సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## వడ్ల కొనుగోలు సెంటర్లను సందర్శించిన పి.ఎ.సి.ఎస్ చైర్మన్ ఎల్లంకి మహిపాల్ రెడ్డి



నంగునూరు మే 06 (జనంసాక్షి) : సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం ముండ్రాయి కోనాయిపల్లి తిమ్మాయిపల్లి గ్రామాలలో మాజీ మంత్రి స్థానిక ఎమ్మెల్యే హరీష్ రావు ఆదే శానుసారం కొనుగోలు సెంటర్లను పి.ఎ.సి.ఎస్ పాలమాకుల అధ్యక్షులు ఎల్లంకి మహిపాల్ రెడ్డి సందర్శించారు. అనంతరం మాట్లా డుత రానున్న రోజులలో వర్షాలు వచ్చే సూచన ఉన్నందున రైతులు తమ ధాన్యాన్ని టార్పాలిన్లతో కప్పుకొని జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు లారీల సమస్య ఉన్నందున లారీ అసోసియేషన్ అధ్యక్షులతో మాట్లాడి సెంటర్లకు సమయానుకూలంగా లారీలను పంపాలని చెప్పారు మిల్లుల వద్ద దిగుమతి లోసమస్యలు ఉన్నందున డి.ఎస్.ఓ మాట్లాడి త్వరగా దిగుమతి అయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎండలు బాగా ఉన్నందున హమాలీలు ఉదయం 7 గంటల నుండి నుండి సాయంత్రం 4 గంటల చేసుకోవాలని తెలిపారు. తహసిల్దార్ ప్రవీణ్ రెడ్డి, ఆర్.ఐ లింగం, ఏ.ఈ.ఓ ప్రేమ్‌సాగర్ ఏ.పి.ఎం శ్రీనివాస్, పి.ఎ.సి.ఎస్ సెక్రటరీ రాజేందర్ యాదగిరి రైతులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి



పెబ్బేరు మే 6 (జనంసాక్షి) : పెబ్బేరు పట్టణం 6 వార్డు కౌన్సిలర్ తాటికొండ కృష్ణ,అన్న కుమారుని వివాహ వేడుకలో బుధవారం రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ హాజరయ్యారు, వైస్ చైర్మన్ సుమిత్ర ఎల్లారెడ్డి భాగ్యలక్ష్మి శివ, వినయ్, యూత్ కాంగ్రెస్ శివ తదితరులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను నిండు మనసుతో ఆశీర్వదించారు.

## భక్తి భావంతోనే సమాజంలో శాంతి

- ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి
- సాయి వంశీ కాలనీలో వైభవంగా శ్రీ కోదండ రామాలయ విగ్రహ ప్రతిష్ఠాపన



జడ్చర్ల, మే 6 (జనంసాక్షి): మనుషులలో ఆధ్యాత్మిక చింతన పెరిగినప్పుడే సమాజం సుభిక్షంగా ఉంటుందని జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి అన్నారు. జడ్చర్ల మున్సిపాలిటీలోని సాయి వంశీ కాలనీలో నూతనంగా నిర్మించిన శ్రీ కోదండ రామాలయ ప్రారంభోత్సవ, విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం వేడుకలకు బుధవారం ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారి కృపాకటాక్షాలు నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని ప్రార్థించారు. ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యేకు అర్చకులు, కాలనీ వాసులు ఘనస్వాగతం పలికారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆధ్యాత్మిక విలువల పరిరక్షణకు ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రాధాన్యతనిస్తుందని పేర్కొన్నారు. కాలనీ వాసుల సమిష్టి కృషితో ఇంతటి సుందరమైన ఆలయాన్ని నిర్మించుకోవడం ఎంతో సంతోషదాయకమని, ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల మధ్య ఐక్యతను పెంచుతాయని కొనియాడారు. ఆలయ కమిటీ సభ్యులను, దాతలను అభినందించారు. ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు, కాలనీ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

## రైతుల శ్రేయస్సే ప్రభుత్వ లక్ష్యం : మార్కెట్ కమిటీ చైర్మన్ దేవులపల్లి యాదగిరి



నంగునూరు మే 06 (జనంసాక్షి) : రైతుల శ్రేయస్సే ప్రభుత్వ లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వం ముఖ్య రేవంత్ రెడ్డి పని చేస్తున్నారని మార్కెట్ కమిటీ చైర్మన్,దేవులపల్లి యాదగిరి పేర్కొన్నారు.ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక రైతువారోత్సవాల కార్యక్రమంలో భాగంగా నంగునూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో బుధవారం రైతులకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ దేవులపల్లి యాదగిరి,రైతులకు వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్ అవకాశాలు, రైతులు తమ పంటలకు సరైన ధరలు పొందే మార్గాలు, అలాగే బ్యాంకుల ద్వారా లభించే దీర్ఘకాలిక, స్వల్పకాలిక పంట రుణాలపై అధికారులు వివరంగా అవగాహన కల్పించారు. రైతులు ఆధునిక మార్కెటింగ్ విధానాలను అనుసరించి లాభాలను పెంచుకోవాలని సూచించారు.మండల వ్యవసాయ అధికారిని (ఏవో) గీత రైతులు పంట మార్పిడి విధానాన్ని పాటించి భూసారాన్ని కాపాడాలని రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి సేంద్రియ ఎరువులను ఎక్కువగా వదలన్నారు. రసాయన ఎరువులు ఇదే విదంగా వాడుతు విరామం లేకుండా వరి సాగు చేస్తుంటే భవిష్యత్ తరానికి అనారోగ్యాలు ఇచ్చిన వాళ్లమౌతామని తెలిపారు. కావున పంట మార్పిడితో పాటు సేంద్రియ ఎరువులు వాడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ సాదుల పవన్ కుమార్ సిద్దన్నపేట సర్పంచ్ సంగు పురేందర్,మార్కెట్ కమిటీ యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బాగు శ్రీకాంత్ యాదవ్ మాజీ సర్పంచులు మాయిజు రవీంద్ర చారి,వార్డ్ సభ్యులు కందికట్ల రాజు, డైరెక్టర్లు, గొట్టం రంగారెడ్డి,ఐలయ్య,జీవన్‌నాయక్,జిన్నా శ్రీనివాస్ రెడ్డి,పాక్స్ డైరెక్టర్ కరెడ్ల లక్ష్మరెడ్డి, మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, పంగ రాజశేఖర్ రెడ్డి, బంగారు నర్సిములు,కార్యకర్తలు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నేడు రేవల్లిలో సౌర విద్యుత్ పై అవగాహన సదస్సు

- మండలంలోని అన్ని గ్రామాల రైతులు పాల్గొనాలి
- రేవల్లి మండల విద్యుత్ ఏఈ శ్రీశైలం



రేవల్లి, మే 06 (జనంసాక్షి) : రేవల్లి మండలం లోని అన్ని గ్రామాల ప్రజలు ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా 07- 05-2026 గురువారం రోజున ఉదయం 10-30 నిమిషములకు సౌర విద్యుత్ పై (సోలార్) రైతులకు అవగాహన సదస్సు రేవల్లిలోని రైతు వేదిక దగ్గర సమావేశం ఉంటుంది. కనుక రైతులు అధిక సంఖ్యలో పాల్గొని సోలార్ విద్యుత్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించబడుతుంది. ఇట్టి కార్యక్రమానికి రైతులు అధిక సంఖ్యలో పాల్గొనాలని రేవల్లి మండల ఏఈ శ్రీశైలం తెలిపారు.

## కాళ్లకల్ గ్రామంలో రసాయనిక ఎరువులపై అన్నదాతలకు అవగాహన

- సబ్సిడీలో విత్తనాలు అందేలా ప్రభుత్వం కార్యాచరణ చేపట్టాలి
- సాగు పంటలపై శాస్త్రవేత్తల బోధన
- తక్కువ యూరియాను వాడాలి
- సాగునీటిని భావితరాలకు అందించాలి





మనోహరాబాద్ మే6 (జనంసాక్షి) : మనోహరాబాద్ మండల పరిధిలోని కాళ్ళకల్ గ్రామంలో రసాయనిక ఎరువులపై అన్నదాతలకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు రైతులు అధికారులను సబ్సిడీలో విత్తనాలు సరఫరా చేసేలా సర్కార్ కార్యచరణ చేపట్టాలని కోరారు రైతుల ముంగిట్లో సాగు పంటలపై శాస్త్రవేత్తల ప్రత్యేక అవగాహన కల్పిస్తూ రైతులు భూసారం తప్పకుండా యూరియాను వాడడం తగ్గించాలి. పంటలకు రసాయనిక మందులను అవసరమైన మేరకు మాత్రమే వాడాలి పంటలలో అధిక దిగుబడి పొందాలంటే పంటల మార్పిడి తప్పకుండా అవసరం రైతులు మార్కెట్లో గిరాకు ఉన్న నూతన వరి వంగడాలను అధిక మోతాదులో పండించాలి అదేవిధంగా సాగునీటి ఆదా చేసి భావితరాలకు తప్పకుండా అందించాలి ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో రైతులు పాల్గొని వారి యొక్క సందేహాలను శాస్త్రవేత్తలు ముఖాముఖిగా తెలపడం జరిగింది ఇందులో భాగంగా పచ్చిరొట్ట ఎరువులు మరి విత్తనాలు ఇతర విత్తనాలు సబ్సిడీలో సీజన్ మొదట్లోనే అందించే విధంగా కార్యచరణ చేయాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో వ్యవసాయ యూనివర్సిటీ నుంచి డాక్టర్ బి బేబీ ఆకుల శాస్త్రవేత్త డాక్టర్ ఎస్. త్రివేణి ప్రొఫెసర్ హెడ్ సర్పంచ్ నవ్య నాగరాజ్ గౌడ్ సెక్రటరీ ప్రియాంక ఏ ఈ ఓ సచిన్ పాలకవర్గ సభ్యులు నాయకులు, రైతులు పాల్గొన్నారు

## ఈ నెల10 నుండి గుంజేట్టిలో గ్రామ దేవత జాతరోత్సవాలు

- ఏర్పాట్లను సిద్ధం చేసిన ఉత్సవ నిర్వాహకులు

న్యాల్ కల్, మే 06, (జనంసాక్షి) : వర్షాలు విరివిగా కురవాలని, పాడి, పంటలు సమృద్ధిగా పండాలని, ప్రజానీకం అష్ట, ఆయురారోగ్యాలతో సుఖ, సంతోషాలతో.. జీవనం కొనసాగించాలని కోరుతూ.. మండలంలోని గుంజేట్టి గ్రామంలో గ్రామ దేవత (ఊరడమ్మ తల్లి) జాతరోత్సవాలకు ఉత్సవనిర్వాకులు అవసరమైన ఏర్పాట్లను సిద్ధం చేస్తున్నారు. ఈ నెల 10 నుండి 14 వరకు ఐదు రోజుల పాటు ఘనంగా గ్రామ దేవత జాతర జరగనుందని గ్రామ సర్పంచ్ దేశెట్టి పాటిల్, నిర్వాహక భక్తమండలి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 10న ఉదయం గోపూజ, స్వస్తి పుణ్య హావచనం, గణపతి హోమం.11న ఉదయం రుద్ర మహామృత్యుం జయ పాశుపత హోమం.12న అమ్మవారికి అభిషేకం, మహ చండీ హోమం.13న గ్రామ దేవతకు అభిషేకం, అలంకరణ, బోనాల ఊరేగింపు. 14న అమ్మవారికి నైవేద్యం, తదితర కార్యక్రమాలు జరగనున్నాయి. జాతరోత్సవ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి, దేవిని దర్శించుకుని మొక్కులను తీర్చుకొని వేడుకలను విజయవంతం చేయాలని ఉత్సవ నిర్వాహకులు కోరారు.



## బిఆర్ఎస్ సమర భేరి సంగ్రామ రైతు సదస్సుకు బయలుదేరిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు




కొమురవెల్లి, మే 6 (జనంసాక్షి) : డిక్లరేషన్ల పేరుతో అన్నదాతలను వంచించిన కాంగ్రెస్ పార్టీ, గడిచిన రెండున్నర ఏళ్లు గడుస్తున్నా ఒక హామీ కూడా నెరవేర్చని రేవంత్ సర్కారు రైతాంగాన్ని మోసం చేసినం దుకుగాను రైతుల పక్షాన కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలని రైతన్న కోసం బిఆర్ఎస్ పార్టీ సమర భేరి రైతు సంగ్రామ సదస్సు కార్యక్రమానికి కొమురవెల్లి బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు గీస భిక్షపతి, మాజీ జెడ్పిటిసి సభ్యులు సిలివేరు సిద్దులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు సార్ల కిష్టయ్య, గొల్లపల్లి కిష్టయ్య, పడిగన్నగారి మల్లేష్, ఏర్పుల మహేష్, స్వాములపల్లి కనకచారీ, గొల్లపల్లి నాగరాజు, సార్ల సురేష్, బండి రమేశ్, కడెం కరుణాకర్ పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

**- జిల్లా కలెక్టర్ హైమావతి**



**సిద్దిపేట బ్యూరో (జనంసాక్షి) :** రైతులు పండించిన పంటను పూర్తిగా కొనుగోలు చేస్తామని, అన్ని వరి ధాన్యం సెంటర్‌లలో కొనుగోలు వేగవంతం చెయ్యాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి అధికారులను ఆదేశించారు. బుదవారం చేర్యాల పట్టణం లోని వ్యవసాయ మార్కెట్ కమిటీ, చేర్యాల మండలం వేచరేణి గ్రామం, కొమురవెల్లి మండల కేంద్రంలోని వరి ధాన్య కొనుగోలు ప్రక్రియను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో తనికి చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చేర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీలో మక్కలు, వరి ఒకే సారి మార్కెట్ వస్తుందని చేర్యాల చుట్టుపక్కల నుండి కాకుండా జనగాం జిల్లా బచ్చన్నపేట, నర్మేట మండలాల నుండి మక్కలు, వ్యవసాయ మార్కెట్ కమిటీ- చేర్యాల వస్తుందని అందుకే కొనుగోలులో ఇబ్బందులు తలెత్తుతున్నాయని 3 రోజుల్లో అన్ని ఇబ్బందులు తొలగిపోతాయని అప్పటి వరకూ రైతులు సంయమనం పాటించాలని విజ్ఞప్తి చేశారు. వరి మీకు దగ్గరలోని గ్రామాల సెంటర్‌లో అమ్ముకోవాలని సూచించారు. సెంటర్‌లో గన్నీలు, హమాలీ, కంటాల, లారీల కొరత లేకుండా కొనుగోలు సజావుగా జరపాలని ఏఎంసి ఛైర్మన్, సిబ్బందిని ఆదేశించారు. వేచరేణి గ్రామంలో ఎక్కువ మొత్తంలో ధాన్యం ఉందని లారీల కొరత ఉందని రైతులు తెలపగా లారీలలో కాకుండా అందుబాటులో ఉన్న ట్రాక్టర్, ఇతర వాహనాలలో నింపి ధాన్యాన్ని మిల్లులకు తరలించాలని సెంటర్ సిబ్బందిని ఆదేశించారు. గతంలో ట్రాక్టర్‌లలో ధాన్యం తరలించిన డబ్బులు రాలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేయగా డిఎం సివిల్ సప్లై ఫోన్‌లో మాట్లాడి ఎందుకు రాలేదని ఆరా తీసి తప్పకుండా డబ్బులు వచ్చేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.తేమ శాతం వచ్చి తాలు తిస్తేనే ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేస్తుందని, సెంటర్ లో అన్ని సౌకర్యాలు ఉండాలని పాడి క్లీనర్, కంటాల రిపేర్లు చేయించుకోవాలని ఆదేశించారు. రైతులు పండించిన పంటను పూర్తిగా కొనుగోలు చేస్తామని, కొనుగోలులో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జిల్లా యంత్రాంగం పని చేస్తుందని తెలిపారు.

# పరికిబండ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభంపై ప్రోటోకాల్ రగడ

**- సర్పంచ్, అధికారులు లేకుండా రిబ్బన్ కటింగ్**
**- ప్రోటోకాల్ ఉల్లంఘన ఆరోపణలు ఠాగూర్ లక్ష్మణ్ సింగ్**
**- నర్సాపూర్ కాంగ్రెస్ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి పై పార్టీ శ్రేణుల్లో అసంతృప్తి**
**- గ్రామ నాయకులను పక్కన పెట్టి కార్యక్రమం నిర్వహించారంటూ ఆరోపణలు**
**- ఇప్పటికే గృహప్రవేశం అయిన ఇళ్లకే మళ్లీ ప్రారంభోత్సవం చేశారని విమర్శలు**
**- గ్రామ సర్పంచ్ ఠాగూర్ మోతిబాయి లక్ష్మణ్ సింగ్**





**మనోహరాబాద్ మే6 (జనంసాక్షి) :** మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి వ్యవహారంపై వివాదం చెలరేగింది. శివంపేట్, కౌడిపల్లి, నర్సాపూర్ మండలాల్లో కాంగ్రెస్ శ్రేణుల అనుమతి లేకుండానే కార్యక్రమాలు నిర్వహిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. పరికిపాండ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల రిబ్బన్ కటింగ్ కార్యక్రమాన్ని గ్రామ ఇందిరమ్మ కమిటీ అధ్యక్షుడు విక్రమ్ సింగ్, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు దప్పు సాయిలు గైర్హాజరీలో నిర్వహించడం పార్టీ నాయకుల్లో తీవ్ర అసంతృప్తికి దారితీసింది. గ్రామ సర్పంచ్ ఠాగూర్ మోతిబాయి లక్ష్మణ్ సింగ్ మాట్లాడుతూ, అధికారుల సమక్షం లేకుండా మరియు సర్పంచ్‌ను పక్కన పెట్టి కార్యక్రమం నిర్వహించడం ప్రోటోకాల్‌కు విరుద్ధమని మండిపడ్డారు. ఇప్పటికే గృహప్రవేశం జరిగిన ఇళ్లకు మళ్లీ ప్రారంభోత్సవం చేయడం అనవసరమని, ఇది రాజకీయ గ్రూపు తగాదాలకు దారితీస్తోందని స్థానిక కాంగ్రెస్ నాయకులు విమర్శిస్తున్నారు. ఈ పరిణామాలతో నర్సాపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీలో అంతర్గత విభేదాలు బయటపడుతున్నాయని రాజకీయ వర్గాలు చర్చించుకుంటున్నాయి.

# రాంపూర్ గ్రామంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు



**కొల్చారం, మే 6, (జనంసాక్షి):** రైతు ముంగిట్లో శాస్త్రవేతలు ప్రోగ్రామ్ కొల్చారం మండలంలోని రాంపూర్ గ్రామంలో నిర్వహించడం జరిగిందనీ మండల వ్యవసాయ అధికారి శ్వేత కుమారి తెలిపారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేతలు పలు అంశాలను గురించి చర్చించారు ప్రకృతి వ్యవసాయం, వరి కోయలను కాల్చడం వలన జరిగే నష్టం,వరి పంటలో వచ్చే చీడ పీడ గురించి, మార్కెట్ ప్రేఫరెడ్ గురించి, సమతుల్య ఎరువుల వినియాగం, మట్టి నమూనా సేకరణ గురించి వివరించడం జరిగింది, ఈ కార్యక్రమంలో వ్యవసాయ యూనివర్సిటీ సైంటిస్ట్ డాక్టర్ పి.సతీష్, డాక్టర్ సిహెచ్ రమ్యశ్రీ, గ్రామ సర్పంచ్ నెల్లిరాజు, ఉపసర్పంచు, రైతులు, వ్యవసాయ విస్తరణ అధికారి పాల్గొన్నారు.

# ధ్వంసమైన వెల్దుర్తి కుడిచెరువు తూము

**- మరమ్మత్తులు చేయాలని ఆయకట్టు రైతుల ఫిర్యాదు**



**వెల్దుర్తి మే 6 (జనంసాక్షి) :** వెల్దుర్తి మండల కేంద్రంలోని కుడిచెరువు తూము పూర్తిగా ధ్వంసమైందని ఆయకట్టు రైతులు తెలిపారు,గతంలో మిషన్ కాకతీయ పథకంలో ఈ చెరువుకు మరమ్మతులు జరుపగా తూమునుకాంట్రాక్టర్ రిపేరు చెయకపోవడంతో కొద్ది రోజులకి కట్ట కుంగి తూము ధ్వంసమై పూర్తిగా చెడిపోయిందని రైతులు తెలిపారు. గత నాలుగు సంవత్సరాల నుండి చెరువులు నిండుతున్న ఆయకట్టు రైతులకు ఎలాంటి ప్రయోజనం లేకుండా పోతుందని చెరువులో నీరు వృధాగా తూము సక్రమంగా లేకపోవడంతో వాగులో పడిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తీం చేస్తున్నారు అధికారులు త్వరితగతిన స్పందించి కుడి చెరు వు తూము మరమ్మత పనులను చేపిచ్చి ఆయకట్టు రైతులకు సక్రమంగా పంటలకు నీరందే విధంగా చూడాలని రైతులు కోరుకుంటున్నారు.

# అకాల వర్షాలతో ఆగమైతున్న రైతన్న

**- పలు గ్రామాల్లోగాలి వానా భీభత్సం**






**నంగునూరు, మే 6 (జనంసాక్షి) :** నంగునూరు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో బుధవారం సాయంత్రం కురిసిన అకాల వర్షానికి కోనుగోలు కేంద్రాల్లో నిల్వ చేసిన ధాన్యం తడిసిపోయింది. ఆరబెట్టినా ధాన్యం తడవడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. కోసేందుకు సిద్ధంగా వరి పంట నేలకు ఒరిగింది.గాలి దుమారంతో కురిసిన వానతో తెంపేందుకు సిద్ధంగా ఉన్న మామిడి కాయలు నేలరాలాయి. గాలికి చెట్లు విరిగాయి.కూరగాయల పంటలకు కూడా నష్టం వాటిల్లిందని రైతులు తెలిపారు. ఉదయం నుండి తీవ్రంగా ఎండ ఉండడంతో వర్షం రావొచ్చని అనుమానంతో ఉన్న నిజంగానే విపరీతంగా గాలి ధాటికి నీడ, నిలువు కోసం రైతులు ఉరుకులు, పరుగులు తీశారు.ఈ విషయంపై రెవిన్యూ, వ్యవసాయ అధికారులను వివరణ కోరగా గురువారం క్షేత్రస్థాయి పర్యటన చూసి అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక పంపుతామన్నారు.

# యువతి అదృశ్యం



**రేగోడ్, మే 06 (జనంసాక్షి):** రేగోడ్ మండల పరిధిలోని ఆర్ఇటిక్యాల గ్రామానికి చెందిన యువతి సంగారెడ్డి జిల్లా పటాన్చెరు లోని వాల్యూమార్ట్‌లో ప్రైవేటు ఉద్యోగిగా పనిచేస్తూ ఉండేది. ఈ క్రమంలో ఈ నెల 5వ తేదీన మధ్యాహ్న సమయంలో ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఆమె ఇంటి నుండి బయటకు వెళ్లిపోయి తిరిగిరాలేదు. కుటుంబ సభ్యులు చుట్టుప్రక్కల ప్రాంతాల్లో బంధువుల ఇళ్లలోనూ ఎంత గాలించిన ఆచూకీ మాత్రం దొరకలేదని ఏఎస్ఐ పెంటప్ప తెలిపారు. దీంతో కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఏఎస్ఐ తెలిపారు.

# నిరుపేద వధువుకు పుస్తె మట్టెలు పంపిణి



**చిన్నశంకరంపేట మే 6 (జనంసాక్షి) :** చిన్నశంకరంపేట మండలం మడూర్ గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన కాడిగళ్ల శ్యామల కూతురు దివ్య వివాహానికి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు పుస్తె మట్టెలు పంపగా కాంగ్రెస్ నాయకులు ముత్తిగళ్ళ రామచంద్రం, మాజీ ఉప సర్పంచ్ కర్నే సాయిలు, రాములు, నర్సింలు, నిరుపేద వధువు దివ్యకు పుస్తె మట్టల అందించారు.

# ఓరుగల్లు రైతు సంగ్రామ సభకు భారీగా తరలిన చేర్యాల నాయకులు




**చేర్యాల మే 06 (జనంసాక్షి) :** ఓరుగల్లులో జరిగిన రైతు సంగ్రామ సదస్సు భారీ బహిరంగ సభకు చేర్యాల పట్టణం, మండలం నుండి బయలుదేరే సమయంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, దగా పడ్డ రైతులకు బిఆర్ఎస్ భరోసా, రాబందు పాలన పోవాలే రైతుబంధువు పాలన రావాలి అనే నినాదాలతో ఓరెత్తించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పాలన రాబందు పాలనని రాబందు పాలన పోవాలని రైతుబంధు పాలన రావాలని నినాదాలతో చేర్యాల పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా దగ్గర బిఆర్ఎస్ పార్టీ నినాదాలతో సభకు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన చేర్యాల పట్టణ అధ్యక్షులు ముస్త్యాల నాగేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ అరుణ బాలనర్సయ్య, వైస్ చైర్మన్ మేడిశెట్టి ఉమా శ్రీధర్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ నిమ్మ సుప్రజ రాజీవ్ రెడ్డి, కౌన్సిలర్స్ వీరబత్తిని సదానందం ,కమలాపురం గీతాంజలి, ఎండి ఎజాజ్ అహ్మద్, బుధారి సురేష్, సీనియర్ నాయకులు అంకుగారి శ్రీధర్ రెడ్డి, పూర్మ వెంకట్ రెడ్డి, టౌన్ జెయింట్ సెక్రెటరీ బురగోని తిరుపతి గౌడ్, యూత్ ఇంచార్జి శివగారి అంజయ్య, మంచాల కొండయ్య, చింతల పరుశరాములు, ఔషర్ల కిష్టయ్య ,వార్డ్ అధ్యక్షులు పాక బాలయ్య, రాచకొండ బిక్షపతి, భూమిగారి రాజేందర్, కామల్ల అనిల్, యూత్ అధ్యక్షుడు యాట బిక్షపతి, రైతులు బుట్టి ఆగమల్లు, పుల్లన్నగారి బిక్షపతి, ఆముదాల మల్లారెడ్డి, బుడిగే సత్యనారాయణ, ఆవుశర్ల కిషోర్,గుడాల నరసయ్య, తదితరులు సభకు వెళ్లిన వారిలో ఉన్నారు.

## మార్కెట్ యార్డులో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం

**- ఉత్తమ రైతులకు సన్మానం**




**బెజ్జంకి,మే06,(జనంసాక్షి):** బెజ్జంకి మార్కెట్ యార్డ్‌లో మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ ఆధ్వర్యంలో ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమ ఘనంగా నిర్వహించబడింది. అనంతరం పులి కృష్ణ ప్రజాపాలనలో భాగంగా రైతుల సమస్యలు, అవసరాలు, ఎదుర్కొంటున్న ఇబ్బందులపై చర్చించారు. రైతు వారోత్సవాల సందర్భంగా రైతులతో పాటు బ్యాంకు మేనేజర్లు, మండల విస్తీర్ణ అధికారులు పాల్గొని సమీక్ష సమావేశం నిర్వహించారు. రైతులకు అవసరమైన రుణ సదుపాయాలు, పంటల మార్కెటింగ్,మద్దతు ధరలపై అవగాహన కల్పించారు. సమీక్ష సమావేశం అనంతరం నలుగురు ఆదర్శ రైతులను శాలువాలతో సన్మానించి అభినందించారు.వారి కృషిని ప్రశంసిస్తూ ఇతర రైతులు కూడా ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి,డైరెక్టర్లు సంతోష్,మల్లేశం,సర్పంచ్ శ్రీధర్(పెద్దన్న),ఉప సర్పంచ్ దుమాల మహేష్, వ్యవసాయ అధికారి,స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా,యూనియన్ బ్యాంక్, కరీంనగర్ జిల్లా సహకార బ్యాంక్ బెజ్జంకి బ్రాంచ్ మేనేజర్లు, గ్రామ పంచాయతీ ప్రతినిధులు,రైతులు,హమాలీలు పాల్గొన్నారు.

## నేడు చేర్యాల వ్యవసాయ మార్కెట్ దుకాణ సముదాయ ప్రారంభోత్సవం



**చేర్యాల మే 06 (జనంసాక్షి):**తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నేడు బుధవారం సాయంత్రం 4 గంటలకు ప్రభుత్వ ఆదేశాల మేరకు మార్కెట్ కమిటీ చేర్యాల పట్టణంలోని 20 షాపుల దుకాణ సముదాయ ప్రారంభోత్సవం చేయనున్నట్లు మార్కెట్ కమిటీ చైర్పర్సన్ నాళ్ళనాగుల శ్వేత వెంకన్న తెలిపారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి చేర్యాల ప్రాంత రైతులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## ఇబ్రహీంపూర్‌లో ఉర్సు ఉత్సవాలు

**- హాజరైన కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు రసూల్ పటేల్**



**మునిపల్లి, మే 6 (జనంసాక్షి) :** మండలంలోని ఇబ్రహీంపూర్ గ్రామంలో ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్న ఉర్సు ఉత్సవాలు ఈ ఏడాది కూడా ఘనంగా నిర్వహిస్తున్నారు. ఇబ్రహీంపూర్ గ్రామంలోని ముర్షద్ దర్గా 48వ ఉరుసు ఉత్సవాల్లో మండల ఉపాధ్యక్షులు రసూల్ పటేల్ పాల్గొని దర్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "హజ్రత్ సూఫీ షా మహమ్మద్ మారూఫ్ అలీ ఉర్ఫ్ ఖమర్ హుస్సేన్ ఖాద్రీ షత్తారీ రహ్మతుల్లాహి అలైహ్"ఇది ఒక సూఫీ సాధువు పేరని చివరలో "రహ్మతుల్లాహి అలైహ్" అంటే "అల్లాహ్ యొక్క కరుణ ఆయనపై కురియు గాక" అని అర్థం అని తెలిపారు. ఇది మరణించిన పుణ్యపురుషులకు గౌరవంగా వాడే పదమన్నారు. అనంతరం నిర్వాహకులు రసూల్ పటేల్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఇబ్రహీంపూర్ సర్పంచ్ ల్యాగాల అశోక్, పంచాయతీ కార్యదర్శి నర్సింలు, యేంపల్లి నాగిశెట్టి, చాంద్ పాషా పటేల్, బాయికడి ఈశ్వరప్ప, చెల్మెడ వీరేశం, ఖదీర్ పాషా. ఉపసర్పంచ్ మొహియుద్దీన్, గ్రామ శాఖ అధ్యక్షుడు షేక్ అలీ, యూత్ అధ్యక్షులు ప్రేమ్ అక్రమ్, తాజుద్దీన్, అబేద్ మియా, దత్తు గౌడ్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## అర్ధరాత్రి చిమ్మ చీకట్లో ఆకునూరు

**- విద్యుత్ కట్ ఉక్కపోతతో ప్రజల ఇబ్బందులు**

**- విద్యుత్ అధికారులకు తీరుపై ప్రజల ఆగ్రహం**

**చేర్యాల మే 06 (జనంసాక్షి) :** రాత్రి సమయాల్లో మూడు నిమిషాలు విద్యుత్ పోతే ముప్పు తిప్పలు పడే జనం.. ఏకంగా మూడు గంటలు విద్యుత్ కట్ కావడంతో నిద్రాహారాలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఓ వైపు దోమల కాటు, మరోవైపు ఉక్క పోతతో చిన్నారులు, పెద్దలు నరకయాతన పడ్డారు. రాత్రి సమయాల్లో ముందస్తు జాగ్రత్తలు తీసుకోకుండా విద్యుత్ నిలిపివేయడంతో విద్యుత్ అధికారులు తీరిపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## మండల అధికారి ప్రోత్బలంతో ప్రభుత్వ ప్లాట్ల కబ్జా..

**- ఆలయ కమిటీ చైర్మన్ వెంకటయ్య**

**మిడ్జిల్. మే 6: (జనంసాక్షి) :** మండలంలోని మష్మలపల్లి గ్రామంలో గతంలో ప్రభుత్వం పేద ప్రజలకు ఇళ్ల స్థలాలు కేటాయించింది ఇందులో ప్రభుత్వ నిర్మాణాలకు 56 57 ప్లాట్లను మెటర్నరీ డెలివరీ సెంటర్ కోసం ప్రభుత్వం అప్పట్లో లేఔట్ లో పొందుపరిచి కేటాయించడం జరిగింది. కాగా ఇప్పుడున్న మండల అధికారి ఎంపీ ఓ కు ప్రజావాణిలో ఫిర్యాదు చేయగా అట్టి ఫిర్యాదు పై విచారణ జరిపి స్వయంగా అక్రమనకు గురైనదని నివేదిక ఇచ్చారు. కానీ కబ్జాదారుల కు వత్తాసు పలుకు విచారణ పేరుతో అనేక మారు గ్రామంలో సందర్శించి ప్లాట్ విషయంలో ఎటు తెలుసలేక కాలయాపన చేస్తూ జాప్యం చేస్తున్నారు. కబ్జాదారులతో లోపాయి కారు ఒప్పందాలు కుదుర్చుకున్నాడని ప్రజలలో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వ నిర్మాణాన్ని కేటాయించిన స్థలంలో ప్రైవేటు వ్యక్తులకు కేటాయించరాదని సూచించి నప్పటికీ ఇష్టానుసారంగా ఎంపీఓ వివారించడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సమాచారం ఇవ్వడానికి నిరాకరించిన ఎంపిఓపై. ఎంపిటిఓ గీతాంజలికి ఫిర్యాదు చేస్తూఅదే విషయంపై. ప్లాటు దస్తావేదు లకు కొరకు ఎంపీడీవోకు సమాచార హక్కు చట్టం కింద సమాచారం కొరకు దరఖాస్తు చేసినట్లు వెంకటయ్య తెలిపారు. అక్రమాలకు పాల్పడుతున్న వ్యక్తులకు సపోర్టుగా ఉంటూ ప్రభుత్వ స్థలాలకు గండి కొడుతున్న ఎంపిఓ రాజశేఖర్ రెడ్డి పై జిల్లా అధికారు లు చర్యలు తీసుకోవాలని చైర్మన్ వెంకటయ్య డిమాండ్ చేశారు.

## ముగిసిన జడ్చర్ల మున్సిపల్ పాలకవర్గ ప్రస్థానం

**- ఆత్మీయంగా వీడ్కోలు పలికిన ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి**

**జడ్చర్ల, మే 6 (జనంసాక్షి):** మున్సిపాలిటీలో ఐదేళ్ల ప్రజాస్వామ్య పాలనా ప్రస్థానం బుధవారంతో ముగిసింది. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాలకవర్గ వీడ్కోలు సమావేశం ఆత్మీయతతో నిండిపోయింది. జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై, పదవీ కాలం పూర్తి చేసుకున్న పాలకమండలి సభ్యులకు ఘనంగా వీడ్కోలు పలికారు. మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్‌తో పాటు వార్డు కౌన్సిలర్లను ఎమ్మెల్యే శాలువాలతో సన్మానించి, వారి సేవలను గుర్తుచేస్తూ జ్ఞాపికలను అందజేశారు. పట్టణ అభివృద్ధిలో భాగస్వాములైన ప్రతి ఒక్కరి కృషిని ఈ సందర్భంగా ఆయన ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అధికారం ఉన్నా లేకపోయినా ప్రజల పక్షాన నిలబడి సేవ చేయడమే నిజమైన నాయకత్వ లక్షణమని పేర్కొన్నారు. పట్టణ ప్రగతి కోసం అందరూ కలిసికట్టుగా పనిచేసిన తీరు అభినందనీయమని కొనియాడారు. జడ్చర్ల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఐదేళ్ల పాటు తమకు సహకరించిన అధికారులకు, పట్టణ ప్రజలకు పాలకవర్గ సభ్యులు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

## రజక ఫెడరేషన్ కోపరేటివ్ చైర్మన్‌గా దాసరాజు అజయ్ కుమార్ నియామకం

**- రజక సంఘం జిల్లా నాయకులు దేవరకొండ విజయ్**



**ఖిల్లా ఘనపురం ,6, మే, (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రజక ఫెడరేషన్ కోపరేటివ్ చైర్మన్ పదవి వనపర్తి జిల్లాకు చెందిన దసరాజు అజయ్‌ను నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు జిల్లా రజక సంఘం నాయకులు ఘనపురం విజయ్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. అనంతరం విజయ్ మాట్లాడుతూ,, బుధవారం ప్రభుత్వం ప్రకటించిన వివిధ కులాల ఫెడరేషన్ చైర్మన్ ల జాబితాలో మా జాతికి చెందిన అజయ్ ను వాషర్ మెన్ ఫెడరేషన్ కోపరేటివ్ చైర్మన్ గా నియమించడం యావత్తు రాష్ట్రంలో ఉన్న రజకులందరూ హర్షం వ్యక్తం చేస్తున్నారని వనపర్తి రజక సంఘం జిల్లా నాయకులు విజయ్ తెలిపారు , స్వరాష్ట్రం ఏర్పడి పన్నెండేళ్ళు గడిచిన వెనుక బడిన జాతులు ప్రభుత్వాలకు గుర్తు రాకపోవడం కేవలం ఓట్ల కోసం మాత్రమే పార్టీలు రజకులు వాడుకున్నాయి అని అన్నారు ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండేళ్ళు పూర్తి కావస్తున్న తరుణంలో వెనుకబడిన జాతుల కులాలకు తగిన గుర్తింపు ఇవ్వాలని మా రజకులకు ఎక్కడ ఏ అవసరమున్నా మా ఫెడరేషన్ ఉంది అన్న భరోసా వచ్చింది అని అన్నారు.

## సి.ఎం.ఆర్.ఎఫ్ చెక్కులను అందజేసిన మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి



**పెద్ద శంకరంపేట ఏప్రిల్ 6 (జనంసాక్షి) :** మండల కేంద్రంలో పెద్ద శంకరంపేటలో లబ్ధిదారులకు నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి బుధవారం సి ఎం ఆర్ ఎఫ్ చెక్కులను అందజేశారు. పెద్ద శంకరంపేట పట్టణానికి చెందిన ఉప్పరి ప్రణయ్ కుమార్ కు 19,000 రూపాయల. మండల పరిధిలోని జూకల్ గ్రామానికి చెందిన అవుసుల కృష్ణమూర్తికి 18 వేల రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి చేతులమీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్.. పేట మాజీ సర్పంచ్ అలుగుల సత్య నారాయణ.. బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు సురేష్ గౌడ్ రవీందర్. విట్టల్ గౌడ్ సంగ్రామ్ కిషన్ దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు..

## చెట్టుకు ఢీకొన్న స్కూటీ.. వ్యక్తి దుర్మరణం



**నర్సాపూర్ మే 6 (జనంసాక్షి) :** స్కూటీ చెట్టుకు ఢీకొని తలకు గాయాలై ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన నర్సాపూర్ మండల పరిధిలోని అవంచ గ్రామ సమీపంలో బుధవారం చోటుచేసుకుంది. ఎస్సై రంజిత్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం మెదక్ జిల్లా పాపన్నపేట్ మండలం తుమ్మయ్య పల్లి గ్రామానికి చెందిన సెవేల శ్రీనివాస్ రెడ్డి ప్రైవేట్ జాబ్ చేస్తున్నారు. బుధవారం జోగిపేట్ దగ్గరలోని సంగాయిపేట్ గ్రామంలో బంధువుల పెళ్లి నిమిత్తం వెళ్లి తిరుగు ప్రయాణం అయ్యారు. నర్సాపూర్ మండలం అవంచ గేటు సమీపంలో రాగానే స్కూటీ అదుపుతప్పి చెట్టుకు ఢీకొన్న హెల్మెట్ కిందపడి అనంతరం తను కూడా కింద పడటంతో తలకు తీవ్రగాయం అయింది. పెళ్లికి వెళ్లిన తన కుమారుడు ఈ విషయం తెలుసుకొని తన తమ్ముడిని నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి అంబులెన్స్‌లో తరలించారు. డ్యూటీలో ఉన్న డాక్టర్ పరిశీలించి శ్రీనివాస్ రెడ్డి అప్పటికే మృతి చెందాడని నిర్ధారించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తరలించారు.

## వడ్ల కొనుగోలులో రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**- సిపిఎం పార్టీ సిద్దిపేట జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శెట్టిపల్లి సత్తిరెడ్డి**



**కొమురవెల్లి, మే 6 (జనంసాక్షి) :** రైతుల దగ్గర వడ్ల కొనుగోలు లో రాష్ట్ర ప్రభుత్వం రైతులను మోసం చేస్తుందని సిపిఎం పార్టీ సిద్దిపేట జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సత్తిరెడ్డి అన్నారు ఈరోజు మండలం లోని మర్రి ముత్యాల గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి వడ్ల గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్నారు. కానీ వాస్తవంగా మార్కెట్లోకి పోతే రైతుల గోస వర్ణనాతీతంగా ఉన్నదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈరోజు మండలంలోని అన్ని గ్రామాల్లో కూడా కామన్ రేటుకే వడ్లు మిల్లు యజమానులు తీసుకుంటామని చెప్పడం వలన రైతులు వేల రూపాయలు నష్టపోతున్నారని వెంటనే జిల్లా అధికారులు రైస్ మిల్లర్లతో మాట్లాడి వడ్ల నాణ్యతను బట్టి గ్రేడ్ నిర్ణయించి కొనుగోలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం గొప్పలు మాని సకాలంలో లారీలు పంపి వడ్లు కొనుగోలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి తాడూరి రవీందర్ జిల్లా కమిటీ సభ్యులు బద్దిపడగ కృష్ణారెడ్డి పార్టీ నాయకులు బోడిగం సురేందర్ రెడ్డి వేచరేణి మైపాల్ పాచికంటి బాలరాజు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# క్రీడల్లో గెలుపోటములు సహజం

**- సిఐ వెంకటేష్**



**సదాశివపేట మే 6(జనంసాక్షి) :** క్రీడా పోటీల్లో గెలుపోటములు సహజమని, క్రీడాకారులు స్నేహపూర్వకంగా క్రీడల్లో పాల్గొనాలని సదాశివపేట పట్టణ సీఐ వెంకటేష్ అన్నారు.బుధవారం మండల పరిధి ఆరూరు గ్రామ శివారులో వెల్నెస్ హాస్పిటల్ డైరెక్టర్లు వెంకటేష్, లలేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ పోటీల ముగింపు కార్యక్రమానికి సిఐ వెంకటేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఫైనల్ మ్యాచులో విన్నర్,రన్నర్ జట్లకు బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ క్రీడల్లో గెలిచిన ఓడిన సమానమే అన్నారు. ఓటమి అనేది విజయానికి నాంది అని అన్నారు. ప్రతి ఒక్కరూ స్నేహభావాలను అలవర్చుకుంటూ క్రీడల్లో పాల్గొనాలని అన్నారు. ఈ సంవత్సరం నిర్వహించిన క్రికెట్ పోటీలో 64 జట్లు పాల్గొనడం ఆనందం అని అన్నారు.వచ్చే సంవత్సరం మరింత ఉత్సాహంతో క్రికెట్ పోటీలు నిర్వహిస్తామని తెలిపారు. ఫైనల్ మ్యాచ్లో గెలుపొందిన జట్టుకు 50 వేల రూపాయల నగదుతో పాటు ట్రోఫీ,రన్నర్ జట్లకు 25వేల రూపాయల నగదుతో పాటు ట్రోఫీ అందజేశారు.ఈ కార్యక్రమంలో వెల్నెస్ హాస్పిటల్ డైరెక్టర్ వెంకటేశం, లలేష్,హాస్పిటల్ మేనేజర్ గౌతం,సిబ్బంది పాల్గొన్నారు.

# పేదలకు ఇందిరమ్మ ఇల్లు వరం

**- కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగుల గారి మల్లేశం గౌడ్**



**కొల్చారం, మే 6,(జనం సాక్షి) :** కొల్చారం మండలంలోని కిష్టాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారు చేపట్టిన ఇందిరమ్మ ఇల్లు భూమిపూజ కార్యక్రమంలో కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగుల గారి మల్లేశం గౌడ్ టెంకాయ కొట్టి భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. మల్లేశం గౌడ్ మాట్లాడుతూ పేదలకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు వరం లాంటిదని సీఎం రేవంత్ రెడ్డి చేపడుతున్న పథకాల ద్వారా ఎంతోమంది లబ్ధి పొందుతున్నారనీ నాగుల గారి మల్లేశం గౌడ్ తెలిపారు.

# అమ్మనాన్నల స్మృతిలో ప్రజా సేవ

**- నీలం మధు ముదిరాజ్**

**- చిట్కుల్‌లో ఘనంగా నీలం రాధ-నిర్మల్ వర్ధంతి వేడుకలు**



**పటాన్చేరు మే 6(జనంసాక్షి) :** కన్నవారు చూపిన సేవా మార్గంలో నడుస్తూ, వారి జ్ఞాపకాలను ప్రజల గుండెల్లో సజీవంగా ఉండేలా సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నీలం మధు ముదిరాజ్ అన్నారు. కరోనా ఆపత్కాల సమయంలో ఒక్కరోజు వ్యవధిలో మరణించిన తన తల్లిదండ్రులు స్వర్గీయ నీలం రాధ, నిర్మల్ ఐదవ వర్ధంతి కార్యక్రమాన్ని బుధవారం చిట్కుల్‌లోని ఆయన క్యాంపు కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నీలం మధు ముదిరాజ్ తన తల్లిదండ్రుల కాంస్య విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.తల్లిదండ్రులు నేర్పిన క్రమశిక్షణ, నలుగురికి సాయం చేయాలనే తపనే నేడు తనను ప్రజా క్షేత్రంలో నిలబెట్టాయని గుర్తు చేసుకున్నారు. పదవులు ఉన్నా లేకున్నా, సామాన్యుడి కష్టాల్లో తోడుండటమే తల్లిదండ్రులకు తాను ఇచ్చే నిజమైన నివాళి అని ఆయన స్పష్టం చేశారు. తన తల్లిదండ్రుల స్మారకార్థం నిరంతరం సేవా కార్యక్రమాలు నిర్వహించడం పట్ల స్థానిక ప్రజలు, నీలం అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆపదలో ఉన్న వారికి అండగా నిలవడంలో నీలం మధు ముదిరాజ్ కుటుంబం ముందుంటుందని పలువురు కొనియాడారు. మధు కుటుంబ సభ్యులతోపాటు ఆయన అభిమానులు స్థానికులు పాల్గొన్నారు.

## రైతులు బ్యాంకుల సహకార సంఘాల

# ద్వారా రుణాల సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**- రసాయన ఎరువుల వాడకం తగ్గించి సేంద్రియ వ్యవసాయం వైపు మొగ్గు చూపాలి**

**- జిల్లా అదనపు కలెక్టర్ నగేష్, వ్యవసాయ శాఖ డైరెక్టర్ డాక్టర్ గోపి**



**నర్సాపూర్ మే 6 (జనంసాక్షి) :** రైతులు బ్యాంకుల ద్వారా సహకార సంఘాల ద్వారా అందించే రుణాల సేవలను సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ శాఖ డైరెక్టర్ గోపి, అదనపు కలెక్టర్ నగేష్ అన్నారు 99వ రోజు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా నిర్వహిస్తున్న రైతు వారోత్సవాలు భాగంగా మూడవ రోజు బుధవారం నర్సాపూర్ లోని మార్కెట్ యార్డ్ బ్యాంకు ద్వారా దీర్ఘకాలిక స్వల్ప కాలిక రుణాలు సహకార సంఘాలు ఎఫ్ బి ఓ ల ద్వారా రైతులకు సేవలు వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్ అవకాశాలు అనే అంశంపై ఆహ్వాన సదస్సు నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథిగా వ్యవసాయ శాఖ డైరెక్టర్ డాక్టర్ గోపి ,అదనపు కలెక్టర్ నగేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల ద్వారా సహకార సంఘాల ద్వారా అందించే రుణాలను సద్వినియెగం చేసుకోవాలని కోరారు. గత దశాబ్ద కాలం నుండి పోల్చుకుంటే ఇప్పుడు తెలంగాణలో వరి సాగు యూరియా వాడకం అనేక రెట్టింపు అయిందని తెలపడం జరిగింది. కావున రైతులు తప్పనిసరిగా మట్టి పరీక్షలు చేయించుకొని సిఫారసు చేయబడిన ఎరువులను మోతాదులో మాత్రమే వాడవల్సిందిగా కోరారు. రైతులు గుర్తింపు కార్డు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని వ్యవసాయం ద్వారా చేపట్టే కార్యక్రమాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు పంట మార్పిడి పనిచేసుకోని తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడిలో వచ్చేలా పంటలను సాగు చేయాలని కోరారు. వ్యవసాయ రంగంలో అభివృద్ధి చెందెందుకు సహకార సంఘాల కృషి ఎంతో అవసరం ఉందని రైతుల సంక్షేమానికి రుణాలు ఇవ్వడం సబ్సిడీకి విత్తనాలు ఎరువులు అందజేయడం జరుగుతుందన్నారు. భవిష్యత్తు తరాలను దృష్టిలో ఉంచుకొని సేవలను కాపాడుకోవాలంటే ఆర్గానిక్ వ్యవసాయంపై దృష్టి సారించాలని పేర్కొన్నారు. జిల్లా పీఎండిడి కేవై కు ఎంపిక కావడంతో రైతులు అనుబంధ సంఘాల్లో చెప్పుకోదగ్గ ప్రగతి సాధించే అవకాశం ఉందన్నారు. రసాయన ఎరువుల వాడకం తగ్గించి సేంద్రియ వ్యవసాయం వైపు మొగ్గు చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారి దేవ్ కుమార్ జిల్లా కోపరేటివ్ ఆఫీసర్ లిడ్ బ్యాంక్ మేనేజర్ మున్సిపల్ చైర్ పర్సన్ లక్ష్మి రాజు యాదవ్, వ్యవసాయ శాఖ అధికారులు సహకార సంఘాల అధికారులు, వివిధ బ్యాంక్ మేనేజర్లు, వివిధ గ్రామాల్ల సర్పంచు, ఉపసర్పంచ్‌లు, రైతుల రక్షణ సమితి అధ్యక్షులు మిరియాల చంద్రశేఖర్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సిద్దిపేటలో నకిలీ వైద్యుడి గుర్తింపు

**- పోలీసులకు అప్పగించిన మెడికల్ కౌన్సిల్ బృందం**




**సిద్దిపేట బ్యూరో మే 06, (జనంసాక్షి) :** తెలంగాణ మెడికల్ కౌన్సిల్‌కు అందిన గోప్య సమాచారం మేరకు, తెలంగాణ మెడికల్ కౌన్సిల్ ఛైర్మన్ డా. కె. మహేష్ కుమార్, రిజిస్ట్రార్ డా. లాలయ్య కుమార్ ఆదేశాల మేరకు సిద్ధిపేట పట్టణంలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు.ఈ తనిఖీలలో సిద్ధిపేట శివాజీ నగర్‌లో ఉన్న లలిత భవాని హాస్పిటల్ లో జె. అజయ్ కుమార్ అనే వ్యక్తి తాను ఎంబీబీఎస్, డిఈఎం, ఈఈసీఎం, క్రిటికల్ కేర్ స్పెషలిస్ట్ అని పేర్కొంటూ ఎటువంటి చట్టబద్ధ వైద్య అర్హతలు లేకుండానే గత సంవత్సరం నుండి క్రిటికల్ కేర్ విభాగంలో రోగులకు చికిత్స అందిస్తున్నట్టు తెలంగాణ మెడికల్ కౌన్సిల్ సభ్యుల తనిఖీ బృందం గుర్తించింది. అలాగే ప్రజలను తాను అర్హత కలిగిన వైద్యుడినని నమ్మించి మోసం చేస్తున్నట్లు బయటపడింది. విచారణలో భాగంగా ఎన్‌టిఆర్ హెల్త్ యూనివర్సిటీలో ఎంబీబీఎస్ పూర్తి చేసినట్లు, కార్పొరేట్ వైద్య సంస్థలలో క్రిటికల్ కేర్ శిక్షణ పొందినట్టు నకిలీ సర్టిఫికెట్లు సృష్టించి వినియోగిస్తున్నట్టు గుర్తించబడింది.ఇంకా విచారణలో ఆసుపత్రి యాజమాన్యం, డా. రాజేశ్వర్ (ఎండి జనరల్ ఫిజీషియన్) కు సదరు వ్యక్తి నకిలీ వైద్యుడని తెలిసినా కూడా "పేషంట్ అడ్మిషన్లు మా ఆధ్వర్యంలో జరుగుతాయి, అతను మా మార్గదర్శకాల ప్రకారమే పని చేస్తాడు" అంటూ సమర్థించేందుకు ప్రయత్నించడం తీవ్ర ఆందోళనకు గురిచేసే విషయం. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడే ఇటువంటి నకిలీ వైద్యులపై తెలంగాణ మెడికల్ కౌన్సిల్ కఠిన చర్యలు కొనసాగిస్తుందని, వైద్య వృత్తి పవిత్రతను కాపాడటంలో ఎలాంటి రాజీ ఉండదని కౌన్సిల్ స్పష్టం చేసింది.సదరు నకిలీ వైద్యుడిని తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం పోలీసులకు అప్పగించడమైనది. ఈ తనిఖీలలో తెలంగాణ మెడికల్ కౌన్సిల్ విజిలెన్స్ బృంద సభ్యులు డా. వి. నరేష్ కుమార్, డా. కె. వెంకట స్వామి,ఎం. రాకేష్, విజిలెన్స్ ఆఫీసర్ పాల్గొన్నారు. తెలంగాణ మెడికల్ కౌన్సిల్ ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ వైద్యులను సంప్రదించే ముందు వారి రిజిస్ట్రేషన్ వివరాలు ధృవీకరించుకోవాలని, అనుమానాస్పద వైద్య కార్యకలాపాలపై వెంటనే సంబంధిత జిల్లా అధికారులకు లేదా 9154382727 నెంబర్‌కి వాట్సాప్ ద్వారా సమాచారం లేదా తెలంగాణా మెడికల్ కౌన్సిల్, కోఠి, హైదరాబాద్ కి అందించాలని కోరింది.

# కంది మండలాల్లో పర్యటించిన టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి





**సంగారెడ్డి టౌన్ 06 మే (జనంసాక్షి) :** సంగారెడ్డి మండలంలో కుల్పగూర్‌లో వరి ధాన్యం కొనుగోలు కేంద్ర ప్రారంభం, కంది మండలం బేగం పేట గ్రామం లో బిఆర్ఎస్ కార్యకర్త ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశంలో పాల్గొన్న నిర్మలా జగ్గారెడ్డి సంగారెడ్డి, కంది మండలాల్లో బుధవారం టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి పర్యటించారు. సంగారెడ్డి మండలం కుల్పగూరు గ్రామంలో పిఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ రైతులు ప్రైవేటు మిల్లర్ల వద్ద వడ్లు అమ్మ కూడదని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల వద్దనే ధాన్యం అమ్మాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్ లక్ష్మా రెడ్డి, కాంగ్రెస్ నాయకులు చిద్రుప్ప రఘు, బలరాం, బుచ్చిరాం లు, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు. బిఆర్ఎస్ కార్యకర్త కు చెందిన ఇందిరమ్మ గృహ ప్రవేశంలో పాల్గొన్న నిర్మలా జగ్గారెడ్డి అనంతరం బేగంపేట గ్రామం లో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ గృహ ప్రవేశం లో నిర్మలా జగ్గారెడ్డి పాల్గొన్నారు. బిఆర్ఎస్ పార్టీకి చెందిన గ్రామ కార్యకర్త ఎల్లా గౌడ్ కు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాగా గృహం నిర్మాణం పూర్తయింది. ఎల్లా గౌడ్ ఇంటి గృహ ప్రవేశానికి నిర్మలా జగ్గారెడ్డి ముఖ్య అతిథిగా హాజరవడం విశేషం. ఈ సందర్భంగా నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తన మన అనే బేధం లేకుండా అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను అందిస్తుందన్నారు. ఏ పార్టీకి చెందిన వారైనా ఎలాంటి వివక్ష లేకుండా ప్రభుత్వ పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చిదృప్ప రఘు గౌడ్, మహేష్ గౌడ్ లు పాల్గొన్నారు. ఫోం సర్వీస్ సెంటర్ ను ప్రారంభించిన నిర్మలా జగ్గారెడి సంగారెడ్డి బై పాస్ రోడ్ లో నూతనంగా ఏర్పాటు చేసిన ఫోం సర్వీసింగ్ సెంటర్ ను నిర్మలా జగ్గారెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకుడు మాజీ కౌన్సిలర్ వెంకట్ రాజు, కౌన్సిలర్ నవాజ్ లు పాల్గొన్నారు.